మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
22-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 263
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి : అష్టమి సా.07.59 వరకు, నక్షత్రం: ఉత్తరాషాడ, సా:06.44 వరకు, వర్జ్యం: సా.04.20-05.46 వరకు, దుర్ముహూర్తం: సా.04.14-05.00 వరకు, రాహుకాలం: సా.10.29-11.59 వరకు

నేడు సద్దుల బతుకమ్మ..

చివరి రోజు ట్యాంక్‌బండ్‌పై ఘనంగా బతుకమ్మ వేడుకలు

ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా నేడు(ఆదివారం) సద్దుల బతుకమ్మను సంబురంగా జరుపుకోనున్నారు. ఇక, హైదరాబాద్ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మ చివరి రోజు ట్యాంక్‌బండ్‌పై ఘనంగా వేడుకలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు లుంబినీ పార్క్, అప్పర్ ట్యాంక్‌బండ్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ కారణంగా వాహనదారులు ..మిగతా 2లో

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్లీన్ స్వీప్..

12 సీట్లు గెలవబోతున్నాం
మంత్రి కేటీఆర్

కాంగ్రెస్‌లో సీనియర్లకు అవమానం

బిసిలను అణగదొక్కే యత్నాలు

బీఆర్ఎస్ పార్టీలో చేరిన చెరుకు సుధాకర్..

గులాబీ కండువా కప్పిన కేటీఆర్, హరీశ్‌రావు

వివరాలు.. 2లో

గాజాపై బాంబుల వర్షం..

సేఫ్ జోన్లపై ఇజ్రాయెల్ దాడులు

గాజాస్ట్రిప్, అక్టోబర్ 21: హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో గాజా అల్ల కల్లోలంగా మారింది. లక్షలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటివరకు దాదాపు 10లక్షల మందికి పైగా ..మిగతా 2లో

నింగిలోకి దూసుకెళ్లిన టీవీ-డీ1

గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు

'గగన్‌యాన్'కి మరింత చేరువయ్యాం

తొలుత స్వల్ప అంతరాయం..

తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8 గంటలకు చేపట్టేందుకు ఇస్రో ప్రయత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయత్నించగా.. ఈ సన్నాహక పరీక్షను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది.

గగన్‌యాన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను నేల నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి పంపాలన్నది ఇస్రో లక్ష్యం

ప్రయోగం విజయవంతమైంది: సోమనాథ్

టీవీ-డీ1 పరీక్షను విజయవంతంగా నిర్వహించడంతో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. 'టీవీ-డీ1 మిషన్‌ను విజయవంతంగా పరీక్షించాం. వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను దీని ద్వారా విశ్లేషించగలిగాం. తొలుత సాంకేతిక లోపం రాగానే వెంటనే గుర్తించాం. దాని సరిచేసి మళ్లీ ప్రయోగించాం. క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలో దిగింది' అని సోమనాథ్ వెల్లడించారు.

వివరాలు.. 2లో

ఇస్రో ప్రయోగంపై ప్రధాని ప్రశంసలు

నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్.. పారాచూట్ల సాయంతో బంగాళాఖాతంలో సురక్షితంగా దిగింది. ఇదే విషయాన్ని వెల్లడిస్తూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఓ ట్వీట్ చేసింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. 'గగన్‌యాన్' సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు. 'భారత మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసింది. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు' అంటూ టీవీ-డీ1 పరీక్ష విజయవంతంపై ప్రధాని మోదీ.

వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మేనిఫెస్టో

6 గ్యారెంటీలతోపాటు మరికొన్ని హామీలు..!

కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్ బాబు

తెలంగాణ కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్ 10

కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తా..

లేకున్నా ప్రచారం చేస్తా..

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నా

దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల వెల్లడి

2

భారత్‌తో దౌత్య వివాదం..

కెనడాకు మద్దతుగా అమెరికా, యూకే..

న్యూఢిల్లీ, అక్టోబర్ 21 : ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఇండియా-కెనడా దేశాల మధ్య తీవ్ర దౌత్య వివాదానికి కారణమైంది. ఈ మంటలు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. పదేపదే కావాలనే కెనడా, ఇండియాను టార్గెట్ చేస్తూ ..మిగతా 2లో

అలా చేస్తే తాట తీస్తా..

బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..

మాజీ మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్టోబర్ 21 (మనం న్యూస్): నాలుగు సంత్సరాలలో విచ్చలవిడితనంగా బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీ మంత్రి తుమ్మల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటిస్తున్నారు. మామిళ్ళగుడెంలో వెంకట కృష్ణ అపార్ట్ మెంట్‌లో జరిగిన ఆత్మీయ పలకరింపులో తుమ్మల మాట్లాడుతూ.. ఈ నాలుగు సంత్సరాలలో విచ్చలవిడితనంగా బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. ఈ రోజుల్లో కూడా ఇలాంటి పరిపాలన చేస్తున్నారు అంటే మన అందరికీ సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేరే చోట పోటీ చేయాల్సిన

అవసరం ఉన్న.. ఇక్కడ అదిరిచ్చి బెదిరించి ప్రజలను భయపెట్టాలని చూస్తున్నారు.. అందుకే ఇక్కడి నుండి చేస్తున్నానని తుమ్మల స్పష్టం చేశారు. ఇలాంటి కథలు నలభై సంత్సరాల క్రితమే చూసినా అని తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి తోటి అందరూ అభిమానించేలా నలభై సంత్సరాలు రాజకీయాలు ..మిగతా 2లో

బలిదేవత ఇటలీ రాణి

బతుకమ్మను అవమానిస్తే సహించం

తెలంగాణను అన్ని విధాలుగా నమ్మకద్రోహం చేశారు

మలిదశ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు ఎందో బలిదానాలు చేశారు

కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు పట్ల తీవ్ర జాప్యం

పార్లమెంట్‌లో ఒక్కసారైనా రాహుల్ తెలంగాణ ప్రయోజనం గురించి మాట్లాడారా?

జీవన్‌రెడ్డికి మైండ్ ఎప్పుడో పోయింది

ఏం చేశారని ఓట్లు వేయాలి : ఎంఎల్ఎసి కవిత

జగిత్యాల, అక్టోబర్ 21 (మనం న్యూస్): ప్రత్యేక రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ 2009లో దీక్ష చేస్తే ఇచ్చినటువంటి తెలంగాణను వెనక్కి తీసుకొని వందలాది బిడ్డల ప్రాణాలను తీసుకున్న ఇటలీ రాణి సోనియాగాంధీ బలిదేవత అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి కొంచెం సోయి ..మిగతా 2లో

సీఎం, డిప్యూటీ సీఎం మద్దతు పాకిస్తాన్‌కా, ఆస్ట్రేలియాకా?

కాంగ్రెస్ పార్టీపై కుమారస్వామి విమర్శలు

బెంగళూర్, అక్టోబర్ 21 : జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లపై విమర్శలు గుప్పించారు. సీఎం, డిప్యూటీ సీఎం కొందరు సహచరులతో కలిసి బెంగళూర్ చిన్నస్వామి ..మిగతా 2లో

బీసీలకు 20 పైగా సీట్లు..

బీజేపీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం..

కాంగ్రెస్, బీఆర్ఎస్ బీసీలను బానిసలుగా చూస్తున్నారు

బీసీలకు బీజేపీ అవకాశం కల్పిస్తుంది

బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): అభ్యర్థుల ఎంపికలో బీజేపీ సామాజిక న్యాయం పాటిస్తుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మూడు రాష్ట్రాల అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ చర్చించిందని అన్నారు. తెలంగాణ నుంచి 50 పైగా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి చేసి కేంద్ర ఎన్నికల కమిటీకి అందించామన్నారు. ఏక్షణంలో అయినా అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపికలో బీజేపీ సామాజిక న్యాయం ..మిగతా 2లో

సమాజ సేవే పోలీసుల ఊపిరి

పోలీసుల నిరంతర త్యాగాలతో ప్రశాంతత జీవనం

'అమరులువారు' అనే పుస్తకాన్ని డీజీపీ ఆవిష్కరణ

అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేం

డిజిపి అంజనీకుమార్

వివరాలు.. 10లో

పండుగపూట కూడా ప్రజల రక్షణే ధ్యేయంగా రోడ్లపై గస్తీ కాస్తుంటాం..!: డిజిపి

ఐపీఎస్ అధికారుల బదిలీలు

టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నితికా పంత్..

ఆ పోస్టులో మహిళను నియమించటం ఇదే తొలిసారి

సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ

10

మంచిమాట

ప్రాణం పోసేదాన్ని మందు అంటాం ప్రాణం తీసేదాన్ని కూడా మందు అనే అంటాం పేర్లు ఒకేలా ఉన్నా గుణంలో తేడా ఉన్నట్టు మనుషులంతా ఒకేలా ఉన్నా వారి వారి మనసుల్లో తేడా ఉంటుంది.

శుభోదయం

సీఎం, డిప్యూటీ సీఎం మద్దతు పాకిస్తాన్‌కా, ఆస్ట్రేలియాకా..?

(మొదటిపేజీ తరువాయి)

స్టేడియంలో జరిగిన పాకిస్తాన్ వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ చూసేందుకు వెళ్లారు. దీనిపై కుమారస్వామి శనివారం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం కష్టకాలంలో ఉంటే ప్రభుత్వం మాత్రమ క్రికెట్ మ్యాచులు చూస్తోందని ఆరోపించారు.ఈ మ్యాచ్‌లో మీరు పాకిస్తాన్‌కి మద్దతు ఇచ్చారా..? లేక ఆస్ట్రేలియాకు మద్దతు ఇచ్చారా..? అని సెటైర్లు వేశారు. ప్రజలు ప్రభుత్వంలో అవినీతి గురించి మాట్లాడుతుకుంటున్నారని అన్నారు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.. పర్సంటేజీలు, అవినీతిపై ప్రజలు మాట్లాడుకుంటున్నారు, మేం చెప్పినట్లు చేశామని కాంగ్రెస్ చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని కుమారస్వామి అన్నారు.రాష్ట్రప్రభుత్వం, కేంద్రం సహాయం కోసం లేఖలు రాసింది, రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు కేంద్రాన్ని కలవాలని ప్రభుత్వానికి సూచించారు. కొన్ని జిల్లాల్లో నీటి కొరత ఉందని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటకలో జేడీఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకుంది. ఇరు పార్టీలు 2024 లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కుమారస్వామి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

గాజాపై బాంబుల వర్షం..

(మొదటిపేజీ తరువాయి)

పాలస్తీనియన్లు శరణార్థులుగా మారారు. దక్షిణ గాజా సురక్షితమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు. గాజాలో సురక్షితమైన జోన్లు ఏవీ లేవని ఇ జ్రాయెల్ మిలటరీ అధికారిక ప్రతినిధి నిర్ దినార్ శుక్రవారం మీడియాతో చెప్పారు. ఇజ్రాయెల్ బాంబు దాడులపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తున్నది. 'దక్షిణ గాజాలో పాలస్తీనియన్లు ఉండలేని పరిస్థితి ఏర్పడింది. గాజా అంతటా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఉత్తర గాజాకు వెళ్లినవారంతా మళ్లీ తిరిగి వెనక్కి వస్తున్నారు' అని ఐరాస మానవ హక్కుల అధికార ప్రతినిధి రవీనా శ్యామ్‌దాసానీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు సమకూర్చిన సామగ్రితో కూడిన వాహనాలు ఈజిప్టుగాజా సరిహద్దులోని రఫా క్రాసింగ్ వద్ద బారులు తీరాయి. దాదాపు 200 ట్రక్కుల్లో మూడు వేల టన్నులకుపైగా సామాగ్రి అక్కడికి చేరుకున్నట్టు సమాచారం. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటో నియె గుటెర్రెస్ తాజాగా తెలిపారు. సహాయ సామాగ్రి వీలైనంత త్వరగా గాజాకు చేరుకునేలా సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతున్నట్టు ఐరాస మానవతా వ్యవహారాల విభాగం ప్రతినిధి ఒకరు మీడియాతో చెప్పారు. గాజాలోని ఖాన్‌యూనిస్‌లో పిల్లలు, మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో గాయపడుతున్నారు. గాజా దక్షిణ సరిహద్దు వెంబడి వందలాది మందిని అంబులెన్సుల్లో స్థానిక దవాఖానకు తరలిస్తున్నారు. గాజాలో రెండో అతిపెద్ద దవాఖాన 'నాజర్ హాస్పిటల్' క్షతగాత్రులతో, శరణార్థులతో నిండిపోయింది.

భారత్‌తో దౌత్య వివాదం..

(మొదటిపేజీ తరువాయి)

పలు వ్యాఖ్యలు చేస్తోంది. ఇదిలా ఉంటే దౌత్య సమానత్వం కోసం ఇండియా, కెనడాకు సంబంధించిన 41 మంది దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాని కోరింది. అక్టోబర్ 10 వరకు డెడ్ లైన్ విధించింది. లేకపోతే వారికి దౌత్యవేత్తలకు ఇస్తున్న రక్షణలను తొలగిస్తామని తెలిపింది. అయితే ఇరు పక్షాల చర్యల కారణంగా ఇది అక్టోబర్ 20 గడువు ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిన్న కెనడా తన 41 మంది దౌత్యవేత్తలను ఇండియా నుంచి తిరిగి రప్పించుకుంది. ఇదిలా ఉంటే భారత్ వియన్నా కన్వెన్షన్ ను ఉల్లంఘిస్తుందని కెనడా గగ్గోలు పెడుతోంది. అయితే దౌత్య సమానత్వాన్ని కోరుకోవడాన్ని నిబంధనల ఉల్లంఘనగా చెప్పుకోవద్దని భారత్ కెనడాకు సూటిగా సూచించింది. ప్రస్తుతం భారత్, కెనడాల్లో ఇరు వైపుల 21 మంది దౌత్యవేత్తలు ఉన్నారు. ఈ నేపథ్యంలో మరోసారి కెనడాకు అమెరికా, యూకే దేశాలు వత్తాసు పలికాయి. వియన్నా ఒప్పంద సూత్రాలను, దౌత్యసంబంధాలపై భారత్ తన బాధ్యతలను నిర్వర్తించాలని తాము ఆశిస్తున్నట్లు అమెరికా వ్యాఖ్యానించింది. మరోవైపు యూకే కూడా కెనడాకు మద్దతు ప్రకటిస్తూ వ్యాఖ్యానించింది. ''భారత్ నుంచి కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించాలనే భారత నిర్ణయాన్ని మేం అంగీకరించలేము. దౌత్యపరమైన రక్షణలను ఏకపక్షంగా ఎత్తివేయడం, వియన్నా ఒప్పందానికి అనుగుణంగా లేదు'' అంటూ యూకే విదేశాంగ కార్యాలయ అధికార ప్రతినిధి వెల్లడించారు.

అలా చేస్తే తాట తీస్తా..

(మొదటిపేజీ తరువాయి)

చేసినానని అన్నారు. ఇలాంటి కుండాకొరు రాజకీయాలు చేయాల్సిన అవసరం నాకు లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా వాళ్ళ మాట విని పనికి మాలిన అధికారులు ఎవరైనా పనిచేస్తే వాళ్ళ తాట తిస్తా అని హెచ్చరించారు. ఖమ్మంలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు వచ్చానని, మీ పిల్లలు విదేశాల్లో ఉంటే ఇక్కడ మీరు ప్రశాంతంగా ఉండాలనేదే నా కోరిక అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు భయంతో గడుపుతున్నారని తెలిపారు. దేశం గర్వించేలా చేసిన నందమూరి తారక రామారావు లాంటి మహానేత ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రామారావు, చంద్రబాబు, కేసీఆర్ ప్రభుత్వంలో వచ్చిన అవకాశాన్ని జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావుకు 200 కుటుంబాలు మద్దతుగా నిలిచాయి.

తుమ్మల ఫైర్.. మంత్రి పువ్వాడపై సంచలన ఆరోపణలు

నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.. నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఖమ్మం మైనార్టీలు నాకు అండగా ఉన్నారు. మైనార్టీల సంక్షేమంతో పాటు వారికి ఎన్నో రాజకీయ అవకాశాలు దక్కేలా పాటుపడ్డాను. ఖమ్మంలో ఎంతో అభివృద్ధి చేశాను. అరాచక, అవినీతి లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం మైనార్టీ సోదరులు ఆలోచన చేయాలి' అని కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో మంత్రి అజయ్ కుమార్ను కాశీం రజ్వీతో పోల్చారు తుమ్మల. తాను మంత్రిగా ఉన్నప్పుడు కేవలం అభివృద్ధి కావాలని జనాలు అడిగేవారు. కానీ, ఇప్పుడు మాత్రం మా భూములు కబ్జా అయ్యాయని జనం లిస్ట్ తీసుకువచ్చి నాకు చెబుతున్నారు. పోలీసులు కూడా అధికారం ఉన్న వారి వైపే ఉన్నారని.. తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. మంత్రిగా అజయ్ కుమార్ మంచి చేయాల్సింది పోయి నాలుగేళ్ల కాలంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఫైరయ్యారు.

బలిదేవత ఇటలీ రాణి

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చుకొని మాట్లాడాలని కవిత సూచించారు. నన్ను క్వీన్ ఎలిజబెత్ రాణి అని పిలుచుడు కాదు.. నేను మీ ఇటలీ రాణిని కాదు. మీ ఇటలీ రాని లెక్క నేను వందలాది తెలంగాణ బిడ్డల ప్రాణాలను నేను బలి తీసుకోలేదు. మీరు దిగజారిపోయి హోదాను మరిచిపోయి తెలంగాణకు ప్రతీక అయినటువంటి బతుకమ్మను అవమానించినా కూడా నేను సంయమనంతో మాట్లాడుతున్నా అని కవిత వ్యాఖ్యానించారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని తప్పకుండా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ బబ్బర్ షేర్ కాదు? ఆయన పేపర్ టైగర్ అని కవిత మండిపడ్డారు. శనివారం మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. నెహ్రూ కాలం నుంచి వాళ్ల కుటుంబానికి తెలంగాణతో అనుబంధం ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, తెలంగాణతో రాహుల్ గాంధీ కుటుంబానికి నమ్మకద్రోహపు అనుబంధం ఉన్నదని మండిపడ్డారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన 369 మందిని తుపాకులతో కాల్చి చంపించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న అంజయ్యను రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ అవమానించారని చెప్పారు. సీఎం కేసీఆర్ చావు నోట్లో తల పెడితే 2009లో తెలంగాణ ఏర్పాటును ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకుంటే వందలాదిమంది బిడ్డల చావులకు సోనియాగాంధీ కారణమయ్యారని అన్నారు. ప్రజా పోరాటాలతోనే 2014లో తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా తెలంగాణ కోసం పార్లమెంటులో సహకారంగా ఒక్క మాట కూడా రాహుల్ గాంధీ మాట్లాడలేదని కవిత పేర్కొన్నారు. ఆయన రాహుల్ గాంధీ కాదు? ఎలక్షన్ గాంధీ. ఎన్నికలు రాగానే అనుబంధము, కుటుంబము, మన్నుమశానం అని చెబుతున్నారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రలో కలిపినప్పుడు, హైకోర్టు కావాలని మేము పార్లమెంట్‌లో పోరాటం చేసిననాడు, విభజన హామీల్లో ఒక్క హామీని కూడా బీజేపీ ప్రభుత్వం నెరవేర్చకపోతే, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోతే, రాహుల్ గాంధీ ఎక్కడున్నారు? ఎందుకు మాట్లాడలేదు ? మాట్లాడే మనసు ఎందుకు రాలేదు ? అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. పార్లమెంటులో సోనియాగాంధీ ఆంధ్రకు రావలసిన హక్కుల గురించి మాట్లాడారు కానీ తెలంగాణ హక్కుల పై మాత్రం మాట్లాడలేదని కవిత ఎండగట్టారు. పార్లమెంటులో తెలంగాణను నరేంద్ర మోదీ అవమానం చేసినప్పుడు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సభలోనే ఉన్నా కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ఇటువంటి రాహుల్ గాంధీ మనకు కావాలా లేదా కేసీఆర్ కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలని ప్రశ్నించారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆనాడు దీక్ష చేశారు. ఆంధ్ర సొమ్ములతో ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో మద్యం, డబ్బులను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విచ్చలవిడిగా పంపిణీ చేయించారు. ఇదే కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తే కేసీఆర్‌ను ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకున్న విషయం వాస్తవం కాదా? 2009లో 11 రోజులు చావు నోట్లో తల పెట్టి సీఎం కేసీఆర్ సాధించుకొచ్చిన తెలంగాణని వెనక్కి తీసుకున్నటువంటి బలిదేవత ఇటలీ రాణి సోనియాగాంధీ అని ధ్వజమెత్తారు. బతుకమ్మ మీద గౌరమ్మ బదులు ఇంకేదో పెట్టుకుని పండగ చేసుకుంటామని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆయన వయస్సు ఏంది? ఆయన మాట్లాడుతున్న మాటలు ఏంది? ఆయన స్థాయి, గౌరవం ఏంది? ఒక్క ఎన్నిక గెలవడానికి ఇంత దిగజారి మాట్లాడుతారా? ఇంత అవమానం చేస్తారా? ఉద్యమ సమయంలో నిర్బంధం ఉన్న కాలంలో ఆడబిడ్డలు సగర్వంగా ఆత్మ గౌరవానికి ప్రతీక అని నెత్తిమీద పెట్టుకుని మోసినటువంటి బతుకమ్మను అవమానించిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ జగిత్యాలలో ముచ్చట్లు చెప్పారు అని నిప్పులు చెరిగారు. దొరలు, ప్రజలు అంటూ రాహుల్ గాంధీ ఏమో మాట్లాడారని, అయితే మంథనిలో దొర అయిన శ్రీధర్ బాబును పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని కవిత విమర్శించారు. డీసీసీ అధ్యక్షుడు దళిత బిడ్డ కవ్వంపల్లి సత్యనారాయణకు మాట్లాడే అవకాశం ఉండదు. కానీ శ్రీధర్ బాబు మాత్రం మాట్లాడుతారని, రాహుల్ ప్రసంగాన్ని తర్జుమా చేయడానికి దళిత బిడ్డ అడ్డలూరి లక్ష్మణ్‌ను కాకుండా జీవన్ రెడ్డికి ఎలా అవకాశం ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ అని మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని స్పష్టం చేశారు. స్క్రిప్టు రైటర్‌ని మార్చుకోవాలని రాహుల్ గాంధీకి కవిత సూచించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి అంటున్నారని, ఈ వ్యాఖ్యలు చూస్తే జీవన్ రెడ్డికి సీనియారిటీ ఉంది కానీ సిన్సియారిటీ లేదన్నది అర్థమవుతోందని కవిత విమర్శించారు. 1937లో భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నిజాం ప్రభువులు షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారని, అందులో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ నష్టాల ఊబిలో మునిగిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని ధ్వజమెత్తారు. 2002లో ఆ ఫ్యాక్టరీనీ తెలుగుదేశం పార్టీ అమ్మేసిందని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ చోద్యం చూసిందని అన్నారు. ఆ ఫ్యాక్టరీని కొన్న వ్యక్తి బీజేపీ మాజీ ఎంపీ అని, ఫ్యాక్టరీ ఆస్తులను తాకట్టు పెట్టి ఆ బీజేపీ నాయకుడు 150 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకున్నారని తెలిపారు. రైతులకు, కార్మికులకు ఆ ప్రైవేట్ యాజమాన్యం బకాయిలు ఎగ్గొట్టిపోతే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 66 కోట్లు చెల్లించిందని, ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికి 2015 లోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని, దాంతో చెప్పా పెట్టకుండా ఆ బీజేపీ నాయకుడు లాకౌట్ ప్రకటించారని వివరించారు. ప్రస్తుతం ఈ అంశం కోర్టుల పరిధిలో ఉంది కాబట్టి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడేది సీఎం కేసీఆర్ మాత్రమేనని, మిగతా వాళ్ళు కల్లిబొల్లి మాటలు చెబుతారని మండిపడ్డారు. న్యాయ సమస్యలు పుట్టించింది ఆ బీజేపీ నాయకుడే అని కవిత మండిపడ్డారు.

నింగిలోకి దూసుకెళ్లిన టీవీ-డీ1

శ్రీహరికోట, అక్టోబర్ 21 (మనం న్యూస్): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష 'టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్ టీవీ డీ1 ప్రయోగం విజయవంతమైంది. అంతరిక్షానికి వ్యోమగాములను పంపి.. తిరిగి సురక్షితంగా భూమిపైకి తెచ్చే క్రూ మాడ్యూల్‌ను వాహకనౌక ద్వారా ప్రయోగించి విజయవంతంగా పరీక్షించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ఉదయం 10 గంటలకు సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్ సురక్షితంగా పారాచూట్ల సాయంతో సముద్ర ఉపరితలంపై దిగింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల రెండుసార్లు వాయిదా పడిన ప్రయోగం చివరికి ఫలవంతమైంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై సంతోషం వ్యక్తం చేసిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్.. ఇక భవిష్యత్తు ప్రయోగాలపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు పెడింది. ఈ రోజు ఉదయం పది గంటలకు శ్రీహరికోటలోని షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ క్రూ మాడ్యూల్ పారాచూట్‌ల సాయంతో సురక్షితంగా సముద్రంలో ల్యాండ్ అయ్యింది. టీవీ డీ1 పరీక్ష ద్వారా వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను ఇస్రో నిరంతరం విశ్లేషించనుంది. రాకెట్ నింగిలోకి బయల్దేరాక ఇస్రో శాస్త్రవేత్తలు అబార్ట్ సంకేతం పంపారు. దీంతో రాకెట్ పైభాగంలో క్రూ ఎస్కేప్ వ్యవస్థకు సంబంధించిన ఘన ఇంధన మోటార్లు ప్రజ్వరిల్లాయి. దాదాపు 12 కిలోమీటర్ల ఎత్తులో.. క్రూ ఎస్కేప్ వ్యవస్థను రాకెట్ నుంచి వేరు చేశాయి. 17 కిలోమీటర్ల ఎత్తులో క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ పరస్పరం విడిపోయాయి. ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్లు విచ్చుకున్నాయి. సెకనుకు 8.5 మీటర్ల వేగంతో క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలోదిగింది. గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహక ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ హర్షం వ్యక్తం చేశారు. టీవీ డీ1 ప్రయోగం విజయవంతమైందని ప్రకటిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రయోగం ఉద్దేశం గగన్‌యాన్‌లో వ్యోమగాములు తప్పించుకునే వ్యవస్థను పరీక్షించడం. క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ వాహక నౌక నుంచి విజయవంతంగా విడిపోయాయి. దానికి సమాంతరంగా క్రూ మాడ్యూల్‌ను సురక్షితంగా కిందకి దించేలా పారాచూట్లు విచ్చుకున్నాయి. తర్వాత నిర్దేశించిన వేగంతో క్రూ మాడ్యూల్ బంగాళాఖాతంలో దిగింది. ఈ అంత సమాచారం మేం సేకరించాం. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం అంతా అనుకున్న ప్రకారమే పక్కాగా జరిగింది. గగన్‌యాన్ ప్రాజెక్ట్ తొలి పరీక్ష టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్ టీవీ డీ1 ప్రయోగాన్ని ఇస్రో ఉదయం 8 గంటలకే చేపట్టాల్సి ఉన్నా వాతావరణం అనుకూలించక వాయిదా పడింది. అనంతరం ఉదయం 8 గంటల 45 నిమిషాలకు ప్రయోగాన్ని



వాయిదా వేశారు. కానీ చివరి నిమిషంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని వేగంగా గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయోగాన్ని చేపట్టగా అది విజయవంతమైంది. వ్యోమ నౌక తీసుకెళ్లిన క్రూ ఎస్కేప్ సిస్టమ్ బరువు 12.5 టన్నులు కాగా.. క్రూ మాడ్యూల్ బరువు 4.5 టన్నులు. వ్యోమగాములను 400 కిలోమీ టర్ల ఎత్తులోని దిగువ భూ కక్ష్యలోకి పంపించి 3 రోజుల పాటు అక్కడే ఉంచి తిరిగి సురక్షితంగా భూమికి తీసుకురావాలన్నది గగన్‌యాన్ ప్రాజెక్టు లక్ష్యం. 2025లో ఈ యాత్ర జరిగే అవకాశం ఉందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆ దిశగా కొన్ని కీలక పరిజ్ఞానాలపై కొన్నే ళ్లుగా ఇస్రో కసరత్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని గగనతలంలో పరీక్షిస్తోంది. మొదటగా టీవీ-డీ1 పరీక్షను నిర్వహించింది. ఇందులో క్రూ ఎస్కేప్ సిస్టమ్ సమర్థత, క్రూ మాడ్యూల్ పనితీరు, వ్యోమనౌకను క్షేమంగా కిందకి తెచ్చే డీసలరేషన్ వ్యవస్థ పటిష్టతను పరిశీలించనుంది. సాగర జలాల్లో పడిన క్రూ మాడ్యూల్‌ను సేకరించి విశ్లేషిస్తోంది. మానవసహిత వ్యోమనౌకతో నింగిలోకి బయలుదేరిన వెంటనే రాకెట్‌లో ఏదైనా లోపం ఉత్పన్నమైనప్పుడు వ్యోమగాముల ప్రాణాలు ప్రమాదంలో పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో.. వారు కూర్చొనే క్రూ మాడ్యూల్‌ను రాకెట్ నుంచి వేరు చేసి, సురక్షితంగా కిందకి తీసుకురావాలి.

దీన్ని క్రూ ఎస్కేప్ సిస్టమ్ సీఈఎస్? అంటారు. ఇది ఒకరకంగా అత్య వసర ద్వారం లాంటింది. క్రూ ఎస్కేప్ వ్యవస్థ చాలా చురుగ్గా, మెరుపు వేగంతో పనిచేయాలని ఈ దిశగా క్రూ ఎస్కేప్ వ్యవస్థ కోసం క్విక్ రియాక్టింగ్ సాలిడ్ మోటార్లను అభివద్ధి చేశామని ఇస్రో తెలిపింది. ఇస్రో విజయవంతంగా పూర్తి చేసిన ప్రయోగంలో వాహకనౌక గమనం.. మానవ సహిత గగన్‌యాన్ యాత్రను పోలి ఉంటుంది. అది సెకనుకు 400 మీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఈ సారి దాదాపుగా పూర్తిస్థాయిలో సిద్ధమైన వ్యోమనౌకను పరీక్షించిన ఇస్రో దాని ఫలితాల ఆధారంగా ఇస్రో తదుపరి పరీక్షలకు సిద్ధమవుతోంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్లీన్ స్వీప్..

హైదరాబాద్, అక్టోబర్ 21 (మనం న్యూస్): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 12 గెలువబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన ఇంట్లో పుట్టిన కూతరికి పెళ్లి చేయాలంటే ఎంతో ఆలోచిస్తాం.. ఇచ్చే వ్యక్తి మంచోడా..? కాదా..? అని ఆలోచిస్తాం అని కేటీఆర్ తెలిపారు. ఒకటికి పదిసార్లు చెడు వ్యసనాలు ఏమైనా ఉన్నాయా? అని ఆలోచిస్తాం. మనింటి అమ్మాయిని వేరే ఇంటికి ఇవ్వాలంటేనే పదిసార్లు ఆలోచించే మనం.. ఇంత కఫష్టపడి సాధించుకున్న ఈ రాష్ట్రాన్ని ఎవరి చేతుల పెట్టాలనేటప్పుడు ఆలోచించుకోవాల్నా..? వద్దా..? అని కేటీఆర్ అడిగారు.

కాంగ్రెస్, బిజెపిల తీరుతో విసిగిన అనేకమంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు అన్నారు. వివిధ పార్టీల్లో ఇమడలేక, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఇందుకు పొన్నాల లక్ష్మయ్య, చెరుకు సుధాకర్‌ల ఆగమనమే నిదర్శనమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు కలిసి చెరుకు సుధాకర్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, గాయకుడు ఏపూరి సోమన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నార

ని, మధుయాష్కీ వంటి బీసీల నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

46 రోజుల పాటు కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు శిక్ష అనుభవించిన చెరుకు సుధాకర్ సహా, జిట్టా బాలకృష్ణ, ఏపురు సోమన్న, హర్ దీప్ రెడ్డి లాంటి వాళ్ళు పార్టీలో చేరడం గొప్ప విషయం అని కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో గులాబీ జెండా ఎగురతదనే సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్నవారి వద్ద కూడా చర్చ పెట్టండి. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో వివరించండి. అడ్వాన్స్‌గా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంచి విజయం నల్లగొండ జిల్లాలో రావాలని కోరుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు.

బీసీలకు 20 పైగా సీట్లు..

(మొదటిపేజీ తరువాయి)

పాటిస్తుందని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపులో మహిళలు, బిసిలకు పెద్ద పీట వేసిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. మహిళలకు సీట్ల విషయంలో బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కవిత ధర్నాలు చేసింది కానీ.. మహిళలకు సీట్లు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడతలో బీసీలకు 20పైగా సీట్లు కేటాయిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ

తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- మాయమాటలతో గద్దెనెక్కిన రఘునందన్ చేసిందేమీ లేదు
- నాకు మాటలు చెప్పి మోసం చేయడం రాదు... నిలబెట్టడమే వచ్చు
- దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, అక్టోబర్ 21, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున రేకుల కుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజక్కపేట, చెల్లాపూర్, వడ్డెర కాలనీ, బల్వంతాపూర్, హసన్‌మీరాపూర్, అప్పనపల్లి, దుంపలపల్లిలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాడని గుర్తుంచుకోవాలన్నారు. ఒక్కసారి దుబ్బాక అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తానని అన్నారు. మొన్న జరిగిన మధ్యంతర ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నో ఉచిత హామీలు ఇచ్చాడని, ఇప్పటి వరకు రాజక్కపేట గ్రామంలో ఒక్క కల్వర్టును కూడా నిర్మించలేకపోవడం సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా గజ్వేల్, సిద్దిపేట తరహాలో దుబ్బాకను అభివృద్ధి చేసేందుకు ముందుంటానని మీకు మాట ఇస్తున్నానని, ఆ మాట నిలబెట్టుకోవాలంటే నన్ను గెలిపిస్తానని మీరు మాట ఇవ్వాలన్నారు. మాయమాటలు నమ్మవద్దని, నమ్మితే మోసపోయి గోస పడుతారన్నారు. మీ విలువైన ఓటును వజ్రాయుధంగా ఉపయోగించుకోవాలని, మరొకసారి వేరే పార్టీకి ఓటేస్తే అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ కాబట్టి అభివృద్ధి జరగదని, అధికారంలో ఉండే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించినట్లయితే అభివృద్ధి జరుగుతుందన్నారు. నాకు మాటలు చెప్పడం తప్ప మోసం చేయడం రాదని, నేను చెప్పిన మాటను మడమ తిప్పకుండా చేసి చూపిస్తానన్నారు. నన్ను గెలిపించినట్లయితే రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయాన్ని రూ. 2 కోట్ల నిధులతో కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయం మాదిరిగా రూపురేఖలు దిద్దుతానని హామీ ఇచ్చారు. గతంలో టిడిపి హయాంలో రూ. 70లు ఉన్న పింఛన్ కాంగ్రెస్ ఏర్పడ్డాక రూ.200లు అయిందని, కానీ నేడు సీఎం కేసీఆర్ రూ. 2016లు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించినట్లయితే రూ. 3016 ఆసరా పింఛన్, వికలాంగులకు రూ. 5016 రైతుబంధు పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.16 వేల చొప్పున అందించేందుకు కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించారన్నారు. రాజక్కపేట పరిసర ప్రాంతాల్లో 200 పై చిలుకు ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. ఆయా పార్టీల నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు గంగిరెద్దుల్లా వచ్చి ప్రజలను మభ్య పెట్టడానికి తప్పుడు మాటలు చెప్తారని, వారిని ఎవరు నమ్మకూడదన్నారు. చెల్లాపూర్‌లో ప్రచారం చేస్తుండగా చెల్లాపూర్‌ను ఏం అభివృద్ధి చేశావంటూ గ్రామస్తులు పలువురు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా మండలాల అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

- ప్రధాని మోడీ వస్తున్నాడంటే కేసీఆర్‌కు భయం పుట్టుకొస్తుంది
- బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే
- బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నారాయణరావుపేట మండలంలోని బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాటిండ్ల గ్రామంలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాటిండ్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈసారి సిద్దిపేటతోపాటు రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీజేపి సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. అమృత్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సిద్దిపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణకు సహకరించడం లేదని కేంద్ర ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. సిద్దిపేటకు రైలు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి మోదీ తెలంగాణకు వస్తుండంటే చాలు సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుంటుందని, ప్రధాని వచ్చిన ప్రతిసారి ముఖం చాటేస్తారంటూ కేసీఆర్‌ను విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీ లేని పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. మంత్రి కేటీఆర్‌కు ప్రధాన మంత్రిని విమర్శించే స్థాయి లేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ మంత్రి కేటీఆర్ ఇద్దరూ ఒకే రకమైన విమర్శలు చేస్తున్నారని, వారిద్దరూ ఒకటే అన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపి కంకణం కట్టుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి తెలంగాణలో బీజేపిని గెలిపిస్తుందని శ్రీకాంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుగ్గ రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ బాపురెడ్డి, దేవరాజు, గ్రామస్తులు బాబు, కొంగరి రాజన్న, మల్కి ధర్మపురి, మల్కి స్వామి, నీరటి నగేష్, రుద్రారపు స్వామి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవిలో ఉండి బెదిరింపులకు పాల్పడడం సరికాదు

- బిఆర్ఎస్‌కు ప్రజా సంక్షేమం కంటే పదవులే ముఖ్యం
- గతంలోనే అక్బర్‌పేట భూంపల్లి మండలం ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలి
- బీజేపితోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి, అక్టోబర్ 21, (మనం న్యూస్): రాజ్యాంగబద్ధమైన నామినేటెడ్ పదవిలో ఉన్న భూంపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంత వరకు సమంజసమని దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు ప్రశ్నించారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి, బేగంపేట, గుర్రాలపల్లి గ్రామాలలో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు గ్రామాల్లో దప్పు చప్పుళ్లతో, మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లుగా రెండుసార్లు ఎంపిగా గెలిచినప్పటికీ అక్బర్‌పేట భూంపల్లి ప్రాంతాన్ని విస్మరించారని ఎద్దేవా చేశారు. అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని మేమే తెచ్చామని చెప్పేవాళ్లు తొమ్మిదేళ్లలో ఎందుకు నూతన మండలాన్ని ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతంలో దళితులకు ఎంత మందికి దళితబంధు ఇచ్చారో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఒక ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా ఉంటూ ఫలానా పార్టీకి ఓటేయాలని చెప్పడం సరికాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులకే న్యాయం జరిగింది తప్ప పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. పదేళ్లుగా పాలిస్తున్న పాలకులకు నారాయణరావుపేట, మాసాయిపేట నూతన మండలాలు ఏర్పాటైనప్పుడు అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదో ఒక్కసారి ఇక్కడి ప్రజలు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొలువులు ఇవ్వడం చేతకాక వైన్‌షాప్ టెండర్లను షెడ్యూల్‌కంటే ముందే ఆహ్వానించడం చూస్తుంటే ప్రజా సంక్షేమానికంటే పదవులపై వారు చూపిస్తున్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య చరవాణి ద్వారా కారు గుర్తుకు ఓటువేయాలంటూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. బీజేపి పార్టీకి ఓటేసి తనను గెలిపించినట్లయితే అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధిపథంలో ముందుంచుతానన్నారు. అనంతరం మిరుదొడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుతారి పర్శరాములు, ఉసికె మహేష్, రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అజయ్, బిక్షపతి, ఆంజనేయులు గౌడ్ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, ఎలుముల దేవరాజు, బీజేపి జిల్లా నాయకులు అంబటి బాలేష్‌గౌడ్, సుభాష్‌రెడ్డి, బిక్షపతి, జిగిరి అమర్‌తోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల బీజేపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధిలో ముందుంచుతా

- కాంగ్రెస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 21, (మనం న్యూస్): తనను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానని దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి, అక్బర్‌పేట మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే దుబ్బాక నియోజకవర్గం ముత్యంరెడ్డి నేతృత్వంలో ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. బీజేపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని ఆ రెండు పార్టీల నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపి పెట్రోల్, గ్యాస్ ధరలతోపాటు నిత్యావసర ధరలు పెంచి పేద ప్రజలపై భారం మోపిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. జరగనున్న ఎన్నికల్లో బిజేపి, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం, బాల్‌నర్సు గౌడ్, వెంకట్‌స్వామి గౌడ్, కిష్టా గౌడ్, మహేష్, సుదర్శన్‌తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

- వైదిక నిర్వాహకులు విఠల రాజపున్నయ్య శర్మ

మిరుదొడ్డి, అక్టోబర్ 21, (మనం న్యూస్): అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని వైదిక నిర్వాహకులు విఠల రాజపున్నయ్యశర్మ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక సుహాసిని పూజతోపాటు కన్యాకుమారి పూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలంతా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గత వారం రోజులుగా అమ్మవారి వద్ద ఉదయం, సాయంకాల వేళల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు చంద్రశేఖరశర్మ, ఆరెపల్లి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌స్వామి గౌడ్

మిరుదొడ్డి, అక్టోబర్ 21, (మనం న్యూస్) : తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోపాటు వి6 ఛానల్ యజమాన్యంపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ స్వామి గౌడ్, మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్‌నర్సాగౌడ్ అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూ స్వార్థరాజకీయాలు చేస్తున్న రఘునందన్‌రావుకు ఓటమి తప్పదన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమీషన్ అధికారులు చొరవ తీసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలు, చందు, స్వామి, స్వామితోపాటు తదితరులు ఉన్నారు.

దేవి యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

కొండపాక, అక్టోబర్ 21, (మనం న్యూస్): మండల పరిధిలోని బందారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నాడు బందారంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు భక్తులకు లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద వితరణతోపాటు సాయంత్రం దుబ్బుల కొలుపు చేయగా కొలుపు పూజలు పలువురిని ఆకట్టుకున్నాయి.

నేడు సద్దుల బతుకమ్మ

- గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

కొండపాక, అక్టోబర్ 21, (మనం న్యూస్): తెలంగాణలో ఆడపడుచుల పండుగ చిన్నా పెద్ద అందరూ కలిసి జరుపుకునే ప్రత్యేకమైన సద్దుల బతుకమ్మ పండుగ మండల వ్యాప్తంగా నేడు నిర్వహించనున్నారు. మండలంలోని కొండపాక, దమ్మక్కపల్లి మినహా ఉమ్మడి కొండపాక మండలంలో సద్దుల బతుకమ్మను నిర్వహించనున్నారు. అనాది కాలంగా వస్తున్న పూవుల పండుగను బతుకమ్మ పండుగగా చిన్నా పెద్దలు కలిసి అత్యంత సంతోషాల మధ్య నిర్వహిస్తారు. ఈ పండుగ సందర్భంగా ఆడపడుచులను ఇంటికి ఆహ్వానించి కానుకలతో సత్కరించి బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వందల సంవత్సరాల నుండి కొనసాగుతుంది. అట్టి పండుగను ఆదివారం మండల వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతోపాటు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.

దుమ్ము ధూళిమయంగా మారిన చేర్యాల

చేర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): చేర్యాల పట్టణంలోని రోడ్ల వెంట వాహనాలు వెళ్తుంటే దుమ్ము ధూళితో పట్టణం నిండిపోతుంది. నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో వాహనాల రాకపోకలతో వెలువడుతున్న దుమ్ము ధూళికి ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది. చేర్యాల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా జేసీబిలతో రోడ్లకు ఇరు వైపులా మురికి కాలువలు తీసి వదిలివేయడంతో ప్రజలు నడవలేని పరిస్థితి, వాహనదారుల కళ్లలోకి దుమ్ము ధూళి చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణ కాంట్రాక్టర్ పట్టింపులేని విధంగా వ్యవహరించడంతో దుమ్ము ధూళి లేచి ప్రజలు రోడ్ల వెంట నడవలేని దుస్థితి నెలకొంది. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డుపై వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్లు పట్టకపోవడంతో దుమ్ము లేచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆకునూరులో మంచినీటి కష్టాలు

- పండుగ పూట ప్రజలకు మంచినీటి కటకట

చేర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో మంచినీటి కష్టాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండుగ పూట మంచినీరు లేక ప్రజలు బావుల వద్దకు వెళ్లే పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాక కూడా ఇదేం కష్టం అంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, సర్పంచ్ పట్టించుకోకపోవడంతో పండుగ ఎలా జరుపుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ పూట తమ నీటి కష్టాలు తీర్చేదెవరని, ఇప్పుడే ఆదుకోని నాయకులు తర్వాత ఎలా ఆదుకుంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మంచినీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలి

చేర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని చేర్యాల సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. చేర్యాల పట్టణంలో అక్టోబర్ 21 పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరుల స్మారకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం చేర్యాల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామ్మోహన్, నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూనే వారి స్ఫూర్తిగా విధుల్లో రాణిస్తూ ప్రజలకు సేవ లందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా న్యాయమూర్తి రాధాదేవి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు పి ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా, డిసిపిలు మురళీధర్, రవీందర్‌తో పాటు అదనపు ఏసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప ఆర్ఐ చంద్రశేఖర్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్- క్లైస్ట్' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య ఉన్నా వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగతి కళాబందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు.

ప్రజా ఆశీర్వాద సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి

వరంగల్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : ఈ నెల 27న గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ భట్టుపల్లి ఎస్సార్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభా స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలిలో స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, పార్కింగ్, సీటింగ్ వంటి ఏర్పాట్ల పై నాయకులతో చర్చించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవనున్న ఈ ప్రజా ఆశీర్వాద సభలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. అలాగే నియోజకవర్గ ప్రజలు సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి మీ ఇంటి బిడ్డగా వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛందంగా తరలి వచ్చి సభను విజయవంతం చేసి నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాలకు పూజ చేసి ప్రచారం ప్రారంభించిన వినయ్ భాస్కర్

కాజీపేట, అక్టోబర్ 21, (మనం న్యూస్) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట జంక్షన్‌లో కొబ్బరికాయలు కొట్టి బిఆర్ఎస్ ప్రచార రథాలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభించారు. అనంతరం కాజీపేటలో రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి షాపుల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అనేక సంక్షేమ పథకాలతో దూసుకుపోతుందన్నారు. గడప గడపకు, ఇంటి ఇంటికి ప్రతి ఒక్క పథకం చేరువయ్యేలా, అభివద్ధి సంక్షేమ పథకాలు ఉన్నాయని, దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి అభివద్ధి పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. సబండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కషి చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినటువంటి కెసిఆర్‌ని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని అన్నారు. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉన్న నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, అక్టోబర్ 21, (మనం న్యూస్) : మతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ శనివారం పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ (కట్టాయ్యపల్లి)కి చెందిన తొటి చేరాలు అనారోగ్యంతో మతి చెందాడు విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, వార్డ్ సభ్యులు మేడి అనూష ఎల్లాగౌడ్, వనపర్తి శోభాచేరాలు, గంట వీరన్న, లక్క ఇంద్రయ్య, హంస బద్రయ్య, లక్క రాజు, లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్ ఎన్నికల ఖర్చుకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సాయం

- తన నెల జీతం నుండి 10 వేలు అందజేత
- బంపర్ మెజారిటీతో గెలవాలంటూ ప్రచారం

వరంగల్ టౌన్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గెలుపు కాంక్షిస్తూ రోజురోజుకు ఎక్కడికక్కడ ప్రజలంతా ఏకమై ఏకగ్రీవ తీర్మానాలు మరోవైపు ఎమ్మెల్యేకు వాడవాడనా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. చిన్నపిల్లల నుండి పండు ముసలి వాళ్ళ వరకు ఎమ్మెల్యే నరేందర్ గెలుపుకై తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు అందులో భాగంగా 23 వ డివిజన్ కొత్తవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కట్ల వెంకటేష్ తన నెల జీతం నుండి 10 వేల రూపాయలను ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు నిమిత్తము శివనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేందర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని ఎక్కడ చూసినా బ్రహ్మాండమైన రోడ్లు కనిపిస్తున్నాయని ఇంత గొప్పగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్ మరోమారు గెలిస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజల తలరాతలు మరిపోతాయని వారి గెలుపులో నేను కూడా భాగస్వామ్యం అవ్వాలని ఊడతాభక్తి సాయంగా ఎమ్మెల్యేకు అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే నరేందర్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కట్ల వెంకటేశ్‌తో పాటు వారి మిత్రులు సునీల్, యాదవ్, గణేష్ పాల్గొన్నారు.

ఎర చూపుతూ పార్టీలోకి లాగుతున్నారు

- జెడ్పీటిసీ వైఖరి మార్చుకోవాలి
- కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి

లింగాల ఘనపురం, అక్టోబర్ 21, (మనం న్యూస్) : గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు స్థానిక జెడ్పీటిసీ గుడి వంశీధర్ రెడ్డి ఎరవేసి ప్రలోభాలకు గురిచేస్తూ బిఆర్ఎస్ పార్టీలోనికి చేర్చుకోవటం రాజకీయంగా వ్యభిచారం చేసినట్లే అని కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వడిచర్ల గ్రామంలో మండల అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్ (నర్సింహులు) ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహిస్తూ ఆరు గ్యారెంటీ లపై ప్రచారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు శివ కుమార్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుంది అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ లోకుట్ల ప్రవీణ్, నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్, మండల అధికార ప్రతినిధి భీమరాజు, మండల నాయకులు మందపురం ఉపేందర్, బర్ల కుమార్, బూడిద సదానందం , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు జోగు పరశురాములు, ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పసునూరి ఉపేందర్, మాజీ ఎంపిటిసి జోగు సోమ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ గండి అంజయ్య, సీనియర్ నాయకులు కోతి రాములు, ఎరుకల రాములు, కానుగంటి కిష్టయ్య, బేతి విఠోబా, సల్ల సత్యం, గుండా అబ్బయ్య, గండి సోమయ్య, యాకూబ్, యువజన కాంగ్రెస్ నాయకులు దూసర్ శంకర్ గౌడ్, కానుగంటి సందీప్, గండి కార్తీక్, కొలుపుల నరేష్, గుండ పాండు, పసునూరి అనంత యాదగిరి, కిష్టయ్య,ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కి రాజీనామా కాంగ్రెస్‌లో చేరిక

- కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి

చెన్నారావుపేట, అక్టోబర్ 21, (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీకి పలువురు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో శనివారం మండలంలోని పుల్లయ్య బోడు తండ గ్రామం నుండి వార్డ్ సభ్యులు అజ్మీర గాగమ్మ భద్రు నాయక్ తోపాటు 15 కుటుంబాలు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య ఈర్యా, క్లస్టర్ బాద్యులు మాజీ ఎంపీటిసి బిళ్ళ ఇంద్రసేనా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్యల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దన రమేశ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, బొజేర్వు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు భిక్షపతి, ఉప సర్పంచ్ కుసుమ సతీష్, నాయకులు నూకల సాంబరాజు, సారయ్య, లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయండి

వర్ధన్నపేట, అక్టోబర్ 21, (మనం న్యూస్) : వర్ధన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈనెల 24 న జరిగే మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయ వంతం చేయాలని మండల ఇంచార్జి గోలి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో కాంప్లిమెంట్ రిలీజ్ చేయగా దీనికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇంచార్జి మందరాజు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకర ణను జరగబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశ పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ మందకష్ణ మాది గ ఆదిలాబాద్ టు హైదరాబాద్ వరకు నిర్వహించ తలపెట్టిన రథయాత్ర మన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వ హించడం జరుగుతుంది ఈ రథయాత్రను వర్ధన్నపేట నియోజ కవర్గం మాదిగ మాదిగ ఉపకులాలు వర్గీకరణ సమర్థించే అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ, వర్ధన్నపేట నియోజ కవర్గ ఇంచార్జ్ చాతల్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ధ ర్మయ్య మాదిగ, వర్ధన్నపేట నియోజకవర్గ కో ఇంచార్జ్ తాళ్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బిరుగోపాల్ మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు పాల్గొన్నారు.

బిజెపికి చెందిన 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

నర్సంపేట రూరల్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : బందంపల్లి గ్రామం నుండి బిజెపి పార్టీకి చెందిన ముఖ్య నాయకులు శనివారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినా రు. పార్టీలో చేరిన వారిలో అకాల సర్పంచ్ బిజెపి (గ్రామ పార్టీ అధ్యక్షులు), వడ్డేపల్లి కష్ణ (మాజీ ఎంపీటీసీ, సర్పంచ్), కొత్తూరి లక్ష్మి (7 వ వార్డు), ఎక్కటి రాజిరెడ్డి (మాజీ వార్డు మెంబర్), హుస్సేన్ పల్లీ సుధాకర్, కొత్తూరి శ్రీనివాస్, కోదా టి సమ్మ రావు, కోదాటి రాంబాబు, అమల రాజు, కొత్తూరి ప్రభాకర్ (బిజెపి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి), మోర్తల రామరావు, హుస్సేన్ పల్లీ రాజు, శ్రీకాంత్, లింగుదారి చిన్న వీరన్న, లింగుదారి రాజేశ్వరరావు, ఈసంపెల్లి క్రిష్ణ, వడ్డేపల్లి రాజు, వడ్డేపల్లి రాజేష్, వడ్డేపల్లి ఆనందం, కొత్తూరి రమేష్, కొత్తూరి సురేష్, కొత్తూరి రాములు, కొత్తూరి నర్సయ్య, ఎలిగోండ కుమార్, దొట్ల సురేష్ ఉన్నారు. వీరిని మండల, స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన పోలీసులు

కాజీపేట, అక్టోబర్ 21, (మనం న్యూస్) : పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వరంగల్ సీపి అంబర్ కిషోర్ ఝా ఉతర్వు మేరకు కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం తార గార్డెన్స్ వద్ద బ్లడ్ డొనేషన్ క్యాంపు ఆరేంజ్ చేశారు. కాజీపేట సబ్ డివిజన్ పోలీసులు, ప్రజలు రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ సీపి అంబర్ కిషోర్ ఝా, కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, కాజీపేట ఇన్స్పెక్టర్ సార్ల రాజు, సిహెచ్ లలిత, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, కాజీపేట సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేసిన ఉష దయాకర్ రావు

రాయపర్తి, అక్టోబర్ 21, (మనం న్యూస్) : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో దేవీ శర్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రములోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాతకు ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉష దయాకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిమి రెడ్డి, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ రామచందర్, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేందర్ రావు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన నమోదు

నర్మెట్ట, అక్టోబర్ 21, (మనం న్యూస్) : ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యువజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని మండలంలోని బిజెపి కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ధారావత్ రాజు మాట్లాడుతూ 18 బీసీ కులాలలో వారి కులవత్తులను అభివృద్ధి చేయడం కోసం కుటుంబంలో ఒకరికి వడ్డీ లేని రూపాయలు మూడు లక్షల ఋణం అందించబడుతుందని తెలిపారు. అర్హులైన వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో వచ్చి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ పోలు రాజు, మండల ఉపాధ్యక్షుడు రాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ, డిపిఓ

వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 21, (మనం న్యూస్) : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ములుగు ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్యలు శనివారం పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాట్లపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస అవసరాలు అయిన త్రాగునీరు, కరెంటు, రహదారి సౌకర్యం వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించారు. పరిశీలించిన వారిలో తహసిల్దార్ ఎస్ సమ్మయ్య, ఎంపీడీఓ అడ్డూరి బాబు, డిప్యూటీ తహసిల్దార్ మహేందర్, ఎంపీఓ హనుమంతరావు, రికార్డ్ అసిస్టెంట్ రాజేష్ ఉన్నారు.

ఒక్క డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేని ఎమ్మెల్యే అవసరమా ?

హనుమకొండ, అక్టోబర్ 21, మనం న్యూస్ : ప్రజాదీవన యాత్ర లో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 29 వ డివిజన్‌లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తంరావు దాల్వి, టిపిసిసి ఉపాధ్యక్షులు బి శోభారాణి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోని రాగానే అమలు చేయనున్న గ్యారంటీ స్కీమ్ లను ప్రజలకు వివరించడం జరిగింది. రామన్నపేటలో ఉదయం గాంధీ బొమ్మ దగ్గర నుండి ప్రజాదీవన కార్యక్రమం ప్రారంభించి గంగాపుత్ర సంఘం, ఎస్సీ కాలనీ, కుంటి భద్రయ్య టెంపుల్ వెంకటేశ్వరా స్వామి టెంపుల్ వెనకాల, పాపయ్యపేట చమన్ మీదుగా సాగి ఓఎస్ నగర్ వద్ద ముగిసింది. గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి నిధులు రావటం లేదు ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం సమకూర్చుకోవడానికే ఉపయోగించుకుంటున్నారు, ప్రజలకు ప్రజలు ఎప్పుడూ నిర్బంధం భయభ్రాంతులతో బ్రతకవలసిన దుస్థితి, సీఎం, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఈ నియోజకవర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడిపోయింది రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ వరంగల్ కాజిపేట్ సిటీ ఎంతో వెనుకబడిపోయింది. ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేసున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు బందు చేసిండ్లు, హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28 వ స్థానానికి నెట్టివేసినారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య వైద్య సంస్థలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు అక్కరకు రాకుండా వాటి పట్ల విశ్వాసము లేకుండా చేసిండు. హనుమకొండ డ్రైనేజీ కాలువలు రోడ్లమీద పారుతున్నవి, కాకతీయ యూనివర్సిటీని బ్రష్టు పట్టించారు, నగరంలోని ముఖ్యమైన ప్రభుత్వ ఖాలీ స్థలాలను ఆక్ర మించుకుంటున్నారు. హనుమకొండ సిటీని డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేసి పట్టణాన్ని సిరిసిల్ల, సిద్దిపేట కంటే వెనుకబడేసినారు. రాష్ట్ర ముఖ్యమం త్రి వరంగల్ ట్రై సిటీని కక్షతో నిర్లక్ష్యం చేసినారు. కట్టించిన డబల్ బెడ్ రూములు కూడా ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. హనుమకొండ నిరుద్యో గులకు పట్టుమని పదిమందికి ఉద్యోగం కల్పించలేదు. ఏ ఒక్క విద్యా సంస్థను పునరుద్ధరించలేదు, నిరుపేద ప్రజలకు ఇంతవరకు ఒక్క డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేని ఎమ్మెల్యే అవసరమా?

ప్రజలు ఇంకా బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరు

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలి, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు సుమారు 20 మంది నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పోరేటర్ బుద్ధా జగన్, ఏఐసిసి ఎస్సీ డిపార్టుమెంటు కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, మైనారిటి సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్సీ డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకష్ణ, ఐఎన్టియుసి జిల్లా చైర్మన్ కూర వెంకట్, ఏఐయుఈడబ్ల్యూసి జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంబేద్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్ల భారీ ర్యాలీ

రాయపర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ : దయన్న గెలుపే లక్ష్యంగా హైదరాబాద్‌లో స్థిరపడ్డ పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 200 కార్లతో భారీర్యాలీ నిర్వహించారు. శనివారము ఉదయం నుండి నియోజకవర్గం వ్యాప్తంగా డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 200 కార్లతో భారీ ర్యాలీ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయన్నకు మద్దతుగా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించి రాయపర్తి మండలానికి చేరుకోగా అర్ అండ్ అర్ కాలనీ వద్ద ఆ ర్యాలీని స్వాగతం పలికి జెండా ఊపి ప్రారంభించిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం

చిల్పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్ర రంగాచార్యులు, కష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేద మంత్రోత్సవాలతో కన్నుల పండుగగా జరిగింది. పరిసర గ్రామాల నుండి అనేక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అంతేగాక హనుమకొండ, జనగామ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు చిల్పూర్ గ్రామ సర్పంచ్ ఉద్యమారి రాజ్ కుమార్, సంతోష, ఉద్దేమారి అనిల్ కుమార్, మమతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీప్రసన్న, ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- వెస్ట్ జోన్ డిసిపి సీతారాం

రఘునాథపల్లి, అక్టోబర్ 21, మనం న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని వెస్ట్ జోన్ డిసిపి సీతారాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అమరులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంస్కరణ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా రక్షణ ధ్యేయంగా పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ధన ప్రాణాలను కాపాడుటలో ముందు వరుసలో పోలీసు శాఖ నిలుస్తుందని ఆయన అన్నారు. పోలీసు ఉద్యోగం అనేది ఛాన్స్ కాదని ఛాయిస్ అని అదే సంకల్పంతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని అన్నారు. రానున్న ఎన్నికల క్రమంలో పోలీసులు అందరూ కలిసికట్టుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చుడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ ఏసిపి శ్రీనివాసరావు, జనగామ ఏసిపి దేవేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసిపి రఘు చందర్, రఘునాథపల్లి రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తో పాటు వివిధ మండలాల సివిలు సాయి, రాజు, రమణ, ఎస్ఐ లు రఘుపతి, వినయ్ కుమార్, హరికష్ణ, సతీష్, నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, శ్వేతా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాన్నదానం

రఘునాథపల్లి, అక్టోబరు 21, మనం న్యూస్ : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ సంఘం భవనం వద్ద ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శనివారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, సర్పంచ్ పోకల శివకుమార్, ఆర్య క్షత్రియ సంఘం నాయకులు మారజోడు రాంబాబు, చీమలపాటి శ్రీ నివాస్, కొడగాని మోహన్ రావు, లక్ష్మణ్, రఘు, రవిందర్, శరత్, భాను తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీల వితరణ

చిల్పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ ఆధ్వర్యంలో 10 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ నేతత్వంలో జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు సౌజన్యంతో మండలంలోని శివునిపెల్లి, చంద్రు తండ, మాన్సింగ్ తండా, మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను స్థానిక యన్స్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ కెసి యువాణి జాన్ బన్నీ, కార్యదర్శి నిర్మల, కోశాధికారి మంజుల, జోన్ చైర్మన్ ఆమంచ మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ ఆమంచి మధుసూదన్ మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో రెండు బెంచీలు, శివునిపెల్లి శివాలయంలో ఐదు బెంచీలు, చంద్రు తండ, మాన్సింగ్ తండాలలో మూడు బెంచీలను దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. బెంచీల ఏర్పాటుకు ముందుకొచ్చిన పాలకుర్తి సోమశేఖర్, గౌడ లక్ష్మీనారాయణ, గోలి ప్రశాంత్, ఆమంచ మధుసూదన్, పార్సి హనుమంతరావులకు అభినందనలు తెలిపారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ సోమశేఖర్, గన్ను రమేష్, వీటి శ్రీనివాస్, డాక్టర్ కరుణకర్ రెడ్డి, గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం : లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దురామాత మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దాదాపు 1000 మందికి అన్నదానం చేసినట్లు క్లబ్ బాధ్యులు లయన్ గన్ను రమేష్, గోలి శ్రీనివాస్, గుండేటి సంపత్, పాలకుర్తి సోమశేఖర్, మహంకాళి విజయ్, గట్టు రమేష్ లు తెలిపారు.

మంత్రి దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

పాలకుర్తి, అక్టోబర్ 21, మనం న్యూస్ : మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, శనివారం రాష్ట్ర పంచర శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కషి చేయాలని కోరారు. వాళ్లకు తగిన గుర్తింపు గౌరవం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బొట్టు రఘుపతి, శకిలం ప్రభాకర్, కొడిశాల వనేష్, జానీ, రాజు, బండి రాజు, కోడి శంకర్, కొడిశాల సోమయ్య తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

లలితా దేవి అలంకారంలో ప్రత్యంగిరా దేవి

ఎల్బీనగర్ అక్టోబర్ 21, (మనం న్యూస్): ఆర్కే పురం లోని కుర్తాళం పీఠం వారాహి సమేత ప్రత్యంగిరా దేవి శ్రీ లలితాదేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు పాల్గొన్నారు. భక్తి సంగీతం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ చలనచిత్ర నేపద్య గాయనీమనులు రమ్యాబెహరా సాహితీ భక్తి సంగీతం అందించారు. ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ సువర్ణలత దంపతులు కార్యక్రమములను పర్యవేక్షిస్తున్నారు. విశేషంగా జరుగుతున్న అన్నప్రసాద సేవ భక్తులను ఆకట్టుకుంటున్నది. వేలాది మందికి అన్నప్రసాద వితరణ జరుగుతున్నదని మునిపల్లె శ్రీనివాస్ తెలియజేశారు. కార్యక్రమములో అరుణ, శ్రీపతి శర్మ, విట్టల్ శర్మ, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

కార్మికుల సేవలు వెలకట్టలేనివి: చిలుక మధుర ఉపేందర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): కార్మికుల సేవలు వెలకట్టలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గము ఆర్కే పురం డివిజన్ లోని అష్టలక్ష్మి దేవాలయంలో పనిచేసే కార్మికులకు చీరలను చిలుక మధుర ఉపేందర్ రెడ్డి శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా కార్మికులకు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో బయటబడ్డ వర్గపోరు

- అన్నారం గ్రామంలో రెండు వర్గాల మద్య తీవ్ర ఘర్షణ- బహాబహికి దిగిన రెండు వర్గాలు
- మండల పార్టీ అధ్యక్షుడిని, రైతు కోర్డినేటర్ను నిలదీసిన బీఆర్ఎస్ పార్టీ మరో మర్గం
- ఇదే తరహాలో మరికొన్ని గ్రామాలో బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు

తుంగతుర్తి, అక్టోబర్ 21, (మనం న్యూస్)ః తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ ఎదురులేని పార్టీగా ప్రచారపర్వంలో దూసుకపోతుంది. కాగా గ్రామాల్లో నివురు గప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి ఇప్పుడిప్పుడే బయటపడుతుంది. తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో శనివారం బూతు స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించడానికి వెళ్లిన మండల పార్టీ అధ్యక్షుడికి గ్రామ టీఆర్ఎస్ పార్టీలో వర్గం నుండి తీవ్ర నిరసన ఎదురైంది. అదే గ్రామానికి చెందిన మండల రైతు సమితి కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్ను మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్యను తమ గ్రామంలో సమావేశం నిర్వహించడానికి మీరు ఎవరని మొదటి నుండి పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా మద్యలో వచ్చిన వారికి ఎలా ఇస్తారని నిలదీశారు. ఒక దశలో ఘర్షణ తీవ్రరూపందాల్చి కొట్టుకునేంతవరకు వెళ్లింది. తమ గ్రామలో మీరు గ్రామశాఖ సమావేశ నిర్వహించేది లేదని తెగేసి చెప్పారు. గత సంవత్సరం కాలంగా అన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. పలుమార్లు పార్టీ అదిష్ఠానం దృష్టికి తీసుకవెళ్లిన ఫలితం లేదని బావించిన ఒక వర్గం వారు ఎన్నికల సమయం రావడంతో సమావేశం నిర్వహణకు వచ్చిన వారిని తీవ్ర పదజాలంతో నిరసన తెలిపారు. దీంతో రెండు వర్గాల మద్య ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. ఇతే తరహాలో మరికొన్ని గ్రామాల్లో సైతం రెండు వర్గాలుగా చీలిపోయి ఉన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల గ్రామ కమిటీ సమావేశాలసందర్భంగా ఘర్షణలకు దిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. రెండు, మూడు రోజుల క్రితం కరివిరాల గ్రామంలో సైతం గ్రామంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించడానికి వెళ్లిన మండల ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీలకు గ్రామంలో రెండు వర్గాల మద్య ఘర్షణ చేదు అనుభవాన్ని మిగిల్చింది. సమావేశం నిర్వహించకుండానే వారు వెనుతిరిగారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా ఉన్న వర్గ పోరు బహిర్గతం కావడంతో అదిష్ఠానం ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో లేక ఇరువర్గాలను శాంతింపజేసి సమన్వయం కుదురుస్తుందో వేచి చూడాల్సిందే.

దసరా మహిళా సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): దసరా మహిళా సమ్మేళనం నవదుర్గ సన్మాన్ పేరిట స్త్రీ హసీనా మహిళ మండలి,. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన లుంబిని పార్కులోని బోట్ క్లబ్‌లో సాయంత్రం 4:00గం !!లకు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా తెలిపారు. ఈ మేరకు కోటి లోని సంఘం కార్యాలయంలో దసరా మహిళా సమ్మేళనం పోస్టర్ ను శశి శ్రీ తో కలిసి ఆమె ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని మాకు మేమే అనే నినాదంతో నవదుర్గా సన్మాన్ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వివిధ రంగాలలో సమాజంలో మహిళల కోసం పాటుపడుతున్న 9మంది నీ ఘనంగా సత్కరించనున్న ట్లు తెలిపారు. తమ సంఘం మహిళల అభ్యున్నతికి ఎంతో పాటుపడుతుందన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని దెయ్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జయంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

నడిగూడెం, అక్టోబర్ 21, (మనం న్యూస్): నడిగూడెం మండల కేంద్రంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. న్యూ బొడ్రాయి బజార్లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శనివారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయినగర్‌లో కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యల పాల్గొన్నారు. అదే విధంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట అనేక ఉద్యమాలకు పోరుగడ్డ

సూర్యాపేట, అక్టోబర్ 21, (మనం ప్రతినిధి): ఉమ్మడి నల్లగొండ జిల్లా చైతన్యవంతమైన ప్రాంతమని, అందులో ముఖ్యంగా సూర్యాపేట అనేక ఉద్యమాలకు, సాహిత్య అభివృద్ధి చైతన్యానికి పురిటిగడ్డగా పునాదులు వేసిందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో రచయిత, పేట గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు యానాల యాదగిరిరెడ్డి రచించిన ''సూర్యాపేట జిల్లా చరిత్ర సంస్కృతి'' పుస్తకాన్ని సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం పాలనను వ్యతిరేకించి, వారితో పోరాడిన గొప్ప వ్యక్తులు ఈ ప్రాంతంలో నడయాడారని, తెలంగాణకు ముఖద్వారంగా పేటను చెప్పుకుంటారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాహిత్యానికి పెద్ద పీఠ వేసిందని, బానిసలుగా చూసే సమాజం నుంచి పోరాడి బానిస సంకెళ్లు తెంపి

భారతీయుల స్వేచ్ఛ స్వతంత్ర్యాలు పొందారని గుర్తుచేశారు. ఈ ప్రాంతం గురించి, గొప్ప చరిత్ర గురించి యాదగిరి రెడ్డికి విశేష అనుభవం ఉందని, ఆయన అనేక పుస్తకాలు రచించడం అభినందనీయమని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలు ఎన్ని ఉన్న పుస్తకాలు, పత్రికలు చదివే తరం తప్పక ఉందని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ పుస్తకం తెలంగాణ చరిత్ర గురించి విలువైన సమాచారం ఉందని, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం పుస్తక రచయితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, రచయితలు మధుసుధన్‌రెడ్డి, భాస్కర్, వీరాచారి, శీల అవిలేను, వెంకటేశ్వర్లు, ఆనంద్, పల్లె మణిబాబు, పెద్దిరెడ్డి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): మండల కేంద్రంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల బూత్‌కమిటీ, ముఖ్యనాయకుల ఆత్మీయ సమ్మేళనం శనివారం కార్యక్రమం జరిగింది. ఈ సమావేవంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అభివృద్ధిని చూసి ఆశీర్వధించి గెలిపించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్క రూపని చేయాలని, ప్రతి ఇంటికి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి వైపే హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి బారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. ఈనెల 31న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజ రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణనాయక్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జానయ్య యాదవ్

ఆత్మకూర్ ఎస్, అక్టోబర్ 21, (మనం న్యూస్): మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన ఎల్గురి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధకరమన్నారు. అనంతరం సర్పంచ్ అలివేలు సంజీవరెడ్డి, సమర్థ జానయ్య, అడవెల్లి నవీన్ అనారోగ్యంతో బాధపతున్న వారిని పరామర్శించారు. అటునుంచి సూర్యాపేట పట్టణంలో కనకదుర్గ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వల్లాల బుచ్చయ్య, సైదులు, జానకీ రాములు, ఉదయ్, అనిల్, లింగరాజు, శంకర్, పాల్గొన్నారు.

ఉద్యమ నాయకుడు గండూరి రమేష్‌ను కలిసిన వట్టె

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 21, (మనం న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్‌ను శనివారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పట్టణంలోని బోడ్రయి బజార్‌నందు గల రమేష్ నివాసానికి వెళ్లి మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్ధి కోసం బిఎస్పీ పార్టీలో చేరాల్సిందిగా రమేష్‌ను వట్టె జానయ్య యాదవ్ ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసి నియోజవర్గంలోని పలు గ్రామ మండలాలతోపాటు సూర్యాపేట పట్టణంలో గుర్తింపు ఉన్న నేతగా ఎదిగిన వ్యక్తిని ఎలాగైనా తమ పార్టీలో చేరి తన బిఎస్పీ గెలుపుకోసం కృషి చేయాలని బహుజన వాదాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈ నియోజకవర్గం నుంచే భారీ మేజార్టీతో విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టేలంటే నిస్వార్థంగా పని చేసే రమేష్ లాంటి తమతో నడిచి రావాలని కోరారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

తిరుమలగిరి, అక్టోబర్ 21, (మనం న్యూస్): పట్టణంలోని సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, ఆటపాటలు బతుకమ్మను పేర్చి భక్తి శ్రద్ధలతో పూజించుకునేందుకు వీలుగా అనువైన స్థలంలో ఏర్పాట్లను శనివారం కమీషనర్ దండు శ్రీనివాస్ పనులను స్వయంగా పరిశీలించారు.

నిర్విరామంగా పని చేస్తున్న పోలీసుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

సూర్యాపేట, అక్టోబర్ 21, (మనం ప్రతినిధి) : విధి నిర్వహణలో పోలీసు ఉద్యోగులు నిర్విరామంగా పని చేస్తు ప్రాణలు సైతం లెక్క చేయని వారి త్యాగాలు వేల కట్టలేనివని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, ఫ్లాగ్‌డేని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ఫరేడ్ గ్రౌండ్ నందు అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబసభ్యులతో కలిసి గౌరవ వందనం స్వీకరించి, అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రశాంత సమాజం ఎంతో మంది పోలీసు అమరుల ప్రాణ త్యాగ ఫలితమేనని, శాంతి భద్రతలు కాపాడటంలో 24 గం. శ్రమిస్తు, విధి నిర్వాహణ చేస్తున్నారని అన్నారు. నక్సలైట్ల ప్రభావం తగ్గడం, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి ఎంతో ఉందని, గుండెలు పిండేసే సంఘటనను సైతం లెక్క చేయకుండా అసాంఘిక శక్తులతో పోరాడి, తమ కుటుంబాలను వదిలి ఆ పోరాటంలో ప్రాణాలు వదిలేసిన అమరులు ఎంతో మంది ఉన్నారని అన్నారు. రాత్రి పగలు, ఎండ, వాన వంటి వాతవరణ పరిస్థితులు ఎన్ని ఉన్న లెక్క చేయక ముందుకుసాగుతున్నారని కొనియాడారు. డీఎస్పీ నాగభూషణం సవంత్సర కాలంలో దేశంలో అమరులైన 189 మంది పోలీసు సిబ్బంది, జవానుల పేర్లను గుర్తు చేశారు. పరేడ్ కమాండర్‌గా ఆర్ఎస్సై రాజశేఖర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్, సివిలు, రాజేష్, మహేష్, రాజశేఖర్, ఆశోక్, శివశంకర్, ఎస్సైలు, ఆర్ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ రాహుల్ హెగ్డేని కలిసిన సోల్జర్స్ యూత్ ఫౌండేషన్ సభ్యులు

సోల్జర్స్ యూత్ ఫౌండేషన్ చైర్మన్ రిటైర్డ్ కల్నల్ సుంకరి శ్రీనివాసరావు శనివారం ఎస్పీ రాహుల్ హెగ్డేని మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యాపేటలోని ఎస్పీ డీగ్రీ కళాశాలలో జరిగిన అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కొరకు 43 మంది యువకులు మూడు నెలలు పాటు శిక్షణను తీసుకున్న వారిలో 18 మంది సైనికులుగా, 8 మంది సివిల్ కానిస్టేబుళ్లుగా, ఎన్నికైన సందర్భంగా ఎస్పీని కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లలిత త్రిపురసుందరిదేవి అలంకరణలో అమ్మవారు

- 17వ వార్డులో అన్నదానం కార్యక్రమం

హుజూర్‌నగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో శనివారం అమ్మవారిని శ్రీ లలిత త్రిపురసుందరిదేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వ ర్యంలో నిర్వహించిన పూజల్లో అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గాన లహరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య- అనంతలక్ష్మీ దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ దయనంద్, భక్తులు పాల్గొన్నారు. 17వ వార్డులో అన్నదాన కార్యక్రమం పట్టణంలోని 17వ వార్డులో గౌడ మహిళ యువజన

సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తుల కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా హజరైన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజితను కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లం కొండ శోభ, సంధ్య, బత్తిని ధనలక్ష్మి, వెంకటరావమ్మ, మారెమ్మ, మంగ, శైలజ, రత్న, భవాని, లక్ష్మి, పద్మ, సైదమ్మ, మణిదీప్, అక్షిత్, చైతన్య, వరలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, రత్నకుమారి, భార్గవ్, దేవానంద్, సాయి, తేజు, ప్రేమ్, భువవన్, సాయి, మహేష్, కార్తీక్, మని, భక్తులు పాల్గొన్నారు.

అంకిత భావంతో ప్రజలకు సేవ చేస్తా : గాదరి

తిరుమలగిరి, అక్టోబర్ 21, (మనం న్యూస్): మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే శక్తి వంచనలేకుండా అంకిత భావంతో తుంగతుర్తి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మామిడాల, కోక్యానాయక్, చింతలకుంట తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు పర్యాయాలు ప్రజలు ఆధరించి గెలిపించినందుకు అన్ని గ్రామాలకు మంచినీరు, రహదారులు, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టానని, గోదావరి జలాలతో నియోజకవర్గంలోని చివరి ఆయకట్టులో ఉన్న భూముల వరకు నీరుఅందించి పచ్చని పంటపోలాలుగా మార్చి అధిక దిగుబడి సాధించినట్లు తెలిపారు. గ్రామాలాలలోని రైతులకు ఎకర పెట్టుబడి సాయంకింద రూ. 10వేలు, మృతి చెందితే రూ. 5లక్షల బీమా సౌకర్యం కల్పించి బిఆర్ఎస్ అండగా ఉంటుందని హామి ఇచ్చారు. కేసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా గెలిపిస్తే రూ. 3 వేల నుండి రూ. 5 వేల వరకు దశల వారిగా ఫెన్షన్‌లు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, మార్కెట్ చైర్ పర్సన్ స్రవంతి, ఆ పార్టీ నాయకులు రఘునందన్‌రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిషోర్ వాహానాన్ని తనిఖీ చేసిన ఎస్ఎస్‌టీ టీమ్

స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ మండల కేంద్రం నుండి వెలిశాల గ్రామంకు వెళుతుండగా మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఆయన వాహానాన్ని శనివారం ఎస్ఎస్‌టీ టీమ్ అధికారులు తనిఖీ నిర్వహించారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలయింది

తిరుమలగిరి, అక్టోబర్ 21, (మనం న్యూస్): సబ్బండ వర్గాల ప్రజలు కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు దొరలపాయిందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌యుఐ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ బూతుస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం అన్ని వర్గాల ప్రజలు కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు దొరల పాలనలో బందీగా ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను బొందబెట్టి కాంగ్రెస్ ప ఆర్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర కోసం ఎందరో యువకులు బలిదానాలు చేసుకున్నారని కేసీఆర్ చెప్తున్న బంగారు తెలంగాణలో విద్యార్థులు, యువకులు పట్నంలో కోచింగ సెంటర్ల చుట్టూ తిరుగుతూ నేడు ఉద్యోగాలు రాక, రాసిన పరీక్షలు రద్దవ్వడంతో మళ్లీ బలిదానాలు చేసుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటకలో ఏవిధంగానైతే ఆరు గ్యారెంటీలను అమలు చేశారో అదేవిధంగా తెలంగాణ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారని వీటిని ఇం

టింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యుగేందర్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్, కార్యనిర్వహణక అధ్యక్షులు పొన్నాల సృజన్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు జమ్మిలాల్, వివిధ మండలాలు ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన మోహిని భస్మాసుర నృత్యనాటక ప్రదర్శన

హుజూర్‌నగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : పట్టణంలోని 17వ వార్డులో గౌడ మహిళ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం కళా సంస్థ దొంతగాని సత్యనారాయణ రచన దర్శకత్వంలో మోహిని భస్మాసుర నృత్య నాటిక ప్రదర్శన, జానపద నృత్యాలు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. మోహిని భస్మాసుర నాటక ప్రదర్శనలో భస్మాసురుడుగా దొంతగాని సత్యనారాయణ, శివుడిగా కే. భద్రాచలం, మోహినిగా భి. అఖిల, విష్ణువుగా దాసరి సుకన్య, నారదుడిగా ములకలపల్లి శ్రీనులు నటించారు. అనంతరం కమిటీ సభ్యులు కళాకారులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉండేటి నవ్య, వేముల శ్రీహరి, చరవాది చరణ్, నర్సింహనాయుడు, సాయి, హేమంత్, రాములు, చెన్నకేశవులు పలు నృత్యాలను ప్రదర్శించారు.

ప్రతి గురువారం ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 21, (మనం న్యూస్): వయో వృద్ధుల కొరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి గురువారం ఉచిత వైద్య సేవలను అందిస్తున్నట్లు జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. శనివారం దురాజ్‌పల్లిలోని వివేకానంద వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయసు మీదపడుతున్న కొద్ది వృద్ధులు తమ ఆరోగ్య పరిస్థితుల పట్ల శ్రద్ధ వహించాలని, బిపి, షుగర్ వంటి దీర్ఘ వాధులకు సంబంధించి వైద్యుల సలహాలమేరకు మందులు వాడాలని, దీనికి సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్ర తి గురువారం ఉచిత వైద్య శిబిరాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జాతీయ అయోడిన్ లోప వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోడిన్ లోపం ఆరోగ్యానికి శాపమని, ఉప్పు వాడకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, శారీరక మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుధనం, ఉత్సహం, జ్ఞాపకశక్తి, సంగ్రహణ శక్తి వంటివి పెరుగుతాయని, ఉప్పులో అయోడిన్ లక్షణాలు ఎక్కువైతే ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సతీష్, శ్వేత, సిబ్బంది సైదులు, త్రివేణి, వాణి, శాంతకూమారి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

తుంగతుర్తి, అక్టోబర్ 21, (మనం న్యూస్): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంస్ డైరెక్టర్‌లు గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సర్పంచ్ పద్మ ఆధ్వర్యంలో బూతు స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాదరి కిషోర్ సారధ్యంలో ప్రతి ఇంటింటికి ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్‌ను ఓడించే సత్త ఏపార్టీకి లేదని, ఈ నెల 29న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపిటిసి వీరస్వామి, నాయకులు వెంకన్న, యాకయ్య, సాయిలు, నాగయ్య, తునికి లక్ష్మీ, నవీన్, నరేష్, శ్రీనివాస్, కిరణ్, అంజయ్య, మల్లయ్య, ఎల్లయ్య, ఉదయ్, రాజయ్య, కొమురయ్య, వెంకన్న, బిక్షం, అంబేద్కర్, పరుషరాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు అగ్రికల్చర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

గరిడేపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): మండలంలోని గడ్డిపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థులు అగ్రికల్చర్ ఇంటర్నెట్ ప్రోగ్రాంలో భాగంగా గడ్డిపల్లి కేవికేలో శిక్షణ పొందుతున్నారు. మోడల్‌స్కూల్‌కు చెందిన 12మంది విద్యార్థులు కేవికే శాస్త్రశేత్తల సమక్షంలో ఇంటర్న్‌షిప్ కోర్సులో చేరారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్, లక్ష్య కంపెనీ సీఈవో కస్తూరి రేవతి, ఒకేషనల్ కో ఆర్డినేటర్ స్వామి, ట్రైనర్ శ్రీనులు శనివారం విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు, వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులలో ఉన్న వృత్తి నైపుణ్యాలన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్యా కోర్సును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యా కోర్సులు చేయడం వల్ల విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంపొందించడంతో పాటు, నిజజీవిత అనుభవాలతో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాంకు అనుమతించినందుకు కేవికే సీనియర్ శాస్త్రవేత్త లవకుమార్, హర్టికల్చర్ శాస్త్రవేత్త నరేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసు అమర వీరులకు ఘన నివాళి

సిరిసిల్ల, అక్టోబర్ 21, (మనం న్యూస్): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశం కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులకు శనివారం ఘనంగా ప్లాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు హాజరై చండుర్తి మండలం లింగంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అధికారులు అమర వీరుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీస్ అమర వీరుల త్యాగ నిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సామరస్యమన్నారు. పోలీస్ అమర వీరుల త్యాగం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల సంరక్షణ కోసం ఏర్పడ్డదే పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల రక్షణ మొదలైన అనేక సందర్భాల్లో పోలీస్ వ్యవస్థ కీలకంగా పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. శాంతి

భద్రతలు సక్రమంగా వుంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికీ చేరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, పోలీస్ అధికారులు, అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెల మృతి



మెట్ పల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): విద్యుత్ షాక్ తగిలి రెండు గేదెలు మృత్యువాతపడ్డ ఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక సాయిబాబా దేవాలయ సమీపంలో పట్టణానికి చెందిన ఒక వ్యక్తి వ్యవసాయ మోటార్‌కు చెందిన విద్యుత్ తీగను నిర్లక్ష్యంగా వదిలేయడంతో అక్కడే గడ్డి మేస్తున్న నీరటి రవీందర్, బూరం మోహన్‌లకు చెందిన గేదెలు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ ఒక్కొక్కటి లక్షపై చిలుకే ఉంటుందని పశు వైద్య సంచాలకులు తెలిపారు.

హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా చండీ హోమం

- బాలత్రిపురా సుందరి అవతారంలో అమ్మవారు

జమ్మికుంట, అక్టోబర్ 21, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. వేద పండితులు కిశోరాచార్యులు, ప్రసాదాచార్యులు,హర్ష ఆచార్యుల వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా విశేష పూజలు జరిపారు. దుర్గాదేవి అమ్మవారు శనివారం బాలత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు కౌన్సిలర్లు, కాలనీవాసులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, అక్టోబర్ 21, (మనం న్యూస్): సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సంబరాల్లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దిడ్డి రామ్మోహన్, భోగం వెంకటేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో

- ఘనంగా ముగిసిన దుర్గా నవరాత్రి స్పెషల్ చెస్ టోర్నమెంట్

కరీంనగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): హోమియోపతి సైకాలజిస్ట్ డాక్టర్ సంగమ మానస సహకారంతో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి స్పెషల్ టోర్నమెంట్ పేరుతో వినూత్న పద్ధతిలో సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కరీంనగర్ కమాన్ చౌరస్తాలో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వందల మంది క్రీడాకారులు చదరంగ పోటీలలో తలపడగ వాహన దారులూ ఆసక్తిగా ఆలకించారు. రెండో రోజులుగా రాత్రి 10 గంటల వరకు జరిగిన ఈ టోర్నమెంట్ కు అతిథులుగా మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్‌లు లెక్కల వేణుగోపాల్, కమల్ సింగ్ జీత్ కౌర్, మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి, కమాన్ యాత్ మెంబర్ డాక్టర్ సత్యనారాయణలు విచ్చేసి క్రీడాకారుల ఆటను వీక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ సంగమ మానస, జీనియస్ చెస్ అకాడమి డైరెక్టర్లు కంకటి అనూప్ కుమార్, కంకటి కనకయ్య, ఇంపాక్ట్ ఫౌండేషన్ అడ్వైజర్ అనిత మాట్లాడుతూ సాయంత్రం నుండి రాత్రి వరకు క్రీడాకారులు కనపడటం వాహనదారులు ఆసక్తితో తిలకించడం తద్వారా ప్రజలందరిలో చదరంగం ఆట పట్ల ఆసక్తిని అవగాహనను పెంపొందించినట్లు అవుతుందని తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాలలో సుమారుగా 40 మందికి పైగా క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సృజన్, సతీష్ బాబు, కుమార్, జగన్, క్రీడాకారులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదు

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణ

మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్ : రాహుల్ గాంధీ పర్యటనను జీర్ణించుకోలేని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీపై అడ్డగోలుగా విమర్శలు చేయడం సరైంది కాదని పీసీసీ ఎలక్షన్ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే,ఎంపీపీ కొండ శంకర్ ఆరోపించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు పిలుపుమేరకు మంథని నియోజకవర్గంలో 70 కిలోమీటర్ల పరిధిలో రాహుల్‌గాంధీ పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో దేశానికి ఒక ఆశాజ్యోతి అని భారత్ జోడో యాత్ర ద్వారా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నడకతో పాదయాత్ర చేపట్టి ఒక పర్నితిగా చెందిన నాయకుడిగా దేశ భవిష్యత్తు కోసం పాటుపడే గొప్ప వ్యక్తిగా రాహుల్‌గాంధీ ఉన్నారని, అటువంటి వ్యక్తిపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదున్నారు. పీవీ నరసింహారావును కాంగ్రెస్ నాయకులు,రాహుల్ గాంధీ విస్మరించరని ఆనడంలో నిజం లేదన్నారు. పీవీ నరసింహారావు అవునన్నా కాదన్నా కాంగ్రెస్ నాయకుడని, భూ సంఘ సంస్కర్తని,వారు ఆయన సేవలను కోనియాడారు. పీవీ నరసింహారావు చేపట్టిన భూ సంస్కరణ,ఆర్థిక సంస్కరణలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు అవుతున్నాయా అని వారు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ఏ పార్టీ అయినా మహానుభావుల విగ్రహాలకు పూలదండలు వేస్తుందా అని తెలుసుకొని మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అడుగడుగునా ఎన్నికల నియామవాళిని హైదరాబాద్ నుండి మొదలుకొని గ్రామ గ్రామాన అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. అధికరుల ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా విమర్శలు ఉండాలి కానీ అసంబద్ధంగా ఉండకూడదన్నారు. ఎన్నికల కోడ్ ఉందన్న విషయం మర్చిపోయి ప్రిగహాలకు పూలమాలలు వేయలేదనడం సక్రమమైన విమర్శ కాదన్నారు. ఏ పార్టీలో కొనసాగిన ఆ పార్టీలో సక్రమంగా పనిచేస్తామన్నారు. కింది స్థాయి వారితో విమర్శలు చేయిస్తే,మేము ప్రతి దానికి ఆధారాలతో చూపెడుతూ జవాబు ఇవ్వవలసి వస్తుందన్నారు. విప్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత ఎన్నికల అదికారులపై ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిత శంకర్,జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, పట్టణ అధ్యక్షులు పోలు శివ,వైస్ ఎంపీపీ స్వరూప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్,పెంటరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

23న దసరా, 24న దుర్గామాత నిమజ్జనం

- విశ్వహిందూ పరిషత్

కరీంనగర్, అక్టోబర్ 23, (మనం న్యూస్): విజయదశమి పర్వదినాన్ని ఈ నెల 23న, శ్రీ దుర్గామాత నిమజ్జనాన్ని ఈ నెల 24వ తేదీన నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్ ప్రకటించింది. ప్రముఖ వేద పండితులు మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ, నెమలికొండ రమణాచార్యులు పేర్కొన్న విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అదే రోజుల్లో పర్వదినాలను జరుపుకుంటున్నట్లు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు ఎనగంటి మధుసూదన్‌రావు, గోరక్ష విభాగ్ ప్రముఖ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిముల విద్యాసాగర్, నగర అధ్యక్షులు రమేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. 24న నిమజ్జనం జరిపేందుకు అధికార యంత్రాంగం కూడా తగిన ఏర్పాట్లను కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆశ్వీజ శుద్ధ పాడ్యమీ ఆదివారం 15వ తేదీన ఆరం భమైన శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయాల్లో మంటపాల్లో తొమ్మిది రోజుల పాటు ఉదయం, సాయంత్రం అత్యంత వైభవంగా పూజలు నిర్వహించుకుని 24వ తేదీ మంగళవారం ఏకాదశీ పర్వదినమున శ్రీ దుర్గా మాతకు మంగళవాయిద్యాలు, మంగళహారతులు, భజన సంకీర్తనలతో నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని వారు సూచించారు.

సర్పంచ్ ఆదేశాల మేరకు 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఫోల్స్ ఏర్పాటు

- మాట నిలబెట్టుకున్న సర్పంచ్

రామగిరి, అక్టోబర్ 21, మనం న్యూస్ : సర్పంచ్ అల్లం పద్మా తిరుపతి ఆదేశాల మేరకు కరెంటు పోల్స్ లేని కొత్తగా ఏర్పాటు అయినా ప్లాట్ లలో 25 కెవి ట్రాన్స్ఫారం పోల్స్ ఏర్పాటు చేసి కరెంటు కష్టాలు తీర్చడం జరిగిందని తెలిపారు. రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వకిల్ పల్లె కొత్త ప్లాట్స్‌లలో ప్లాట్స్ ఏర్పాటు చేసినప్పటి నుండి కరెంట్ సదుపాయం యాజమన్యాం ఏర్పాటు చేయలేదు. ఇట్టి విషయాన్ని స్తనికులంతా కలిసి స్థానిక సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి నీ కోరగా వెంటనే సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం సర్పంచ్ సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో వకి ల్ పల్లెలోని ప్లాట్లను పరిశీలించి ప్లాట్స్ లలో పేరుకుపోయి ఉన్న ముళ్ళ పొదలు జేసిబి ద్వారా తొలగించి సుమారు 55 కరెంట్ పోల్స్,25 కేవీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న సర్పంచ్‌కు స్థానికులు ప్రత్యేక ధన్యవా దాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్‌రెడ్డి, సబ్ ఇంజినీర్ సతీష్, లైన్ మెన్ సదనాందం, జేఎల్‌ఎం ప్రభాకర్, ఉడుత కొమురయ్య, ఇజ్జగిరి ప్రతాప్, ఎండీ అహ్మద్ పాష, కాలనీ వాసులు తదిత రులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

- కేసీఆర్ మేనిఫెస్టో ప్రతి గుండెను తాకుతుంది
- ప్రతి ఇంటికి సంక్షేమం అందే దిశగా రూపకల్పన
- చిన్న ఓదాల సర్పంచ్ ఎడ్ల పద్మ బాబు

మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేని ఫేస్టో ప్రతి గుండెను తాకుతుందని,ప్రతి ఇంటికి సంక్షేమం అందే దిశగా రూపకలప్పన చేశారని సర్పంచ్ ఎడ్ల పద్మ బాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు మోతుకు సమ్మయ్య అన్నారు. మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల పద్మ బాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మోతుకు సమ్మయ్య, వార్డు సభ్యులు వేముల రాజేందర్,భాషవేణి సుగుణ మల్లేష్, నాయకులు చీపురిశెట్టి సమ్మయ్య, వేముల లక్ష్మయ్యలతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రసమయిపై పాట చిత్రీకరణ

తిమ్మాపూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్): మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీద అభిమానంతో మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆడియో సాంగ్, పోస్టర్ ను శనివారం తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్‌ను ఎమ్మెల్యే రసమయి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్య క్షులు జివి. రామకృష్ణారావు, మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేశ్, పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, ఇల్లంతకుంట జెడ్పీటీసి సభ్యులు సిద్ధం వేణు, మల్లాపూర్ ఉపసర్పంచ్ బుడిగే పర్షరాములు, నాయకులు నార్ల అశోక్, గుర్రం జగదీష్, వంగల శ్రీనివాస్ రెడ్డి, బూడిద కిషోర్, గుంటి వెంకటేష్, కోలిపాక కిర ణ్, కోలిపక శ్యామ్, సుదగొని సదయ్య పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

జ్యోతినగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎన్టిపిసి సమీపంలోని న్యూ పీకే రామయ్య కాలనీకి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బి ఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకం టి చందర్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఎన్వీ రమణ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, పార్టీ నాయకులు మాదాసు రామమూర్తి, పర్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరిన వారిలో వేముల కొంరయ్య, నీలవేన శ్రీనివాస్, సిద్దూ యాదవ్, మేకల పోశం, సంతోష్, పుష్పలత, లలిత, రాజేశ్వరి, మహలక్ష్మి, సలీమా తదిత రులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధు

మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్: మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్,బిజేపి శ్రేణులు బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని,ముత్తారం,మల్హార్,కాటారం మండలాలకు చెందిన పలువురు సుమారు 30 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి,ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మధన్న గెలుపు ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగకు సర్వం సిద్ధం

- పూల వ్యాపారులతో సందడిగా మారిన మంథని

మంథని, అక్టోబర్ 21, మనం న్యూస్ : తెలంగాణలోని ఆడపడుచులకు అతి పెద్ద పండుగ అయిన సద్దుల బతుకమ్మ పండుగను మంథని నియోజకవర్గం ముస్తాబయింది. తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు పిల్లాపాపలతో ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన పూల వ్యాపారులతో మంథని పట్టణంలోని అంబేద్కర్,గాంధీ,సాకలి ఐలమ్మ చౌకలు సందడిగా మారింది.

త్యాగానికి, సేవకు ప్రతీకగా పోలీసు శాఖ

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 21, (మనం ప్రతినిధి): త్యాగానికి, సేవకు పోలీస్ శాఖ ప్రతీక అని కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ1959 అక్టోబర్ 21 నాడు భారత భద్రతా దళాలపై చైనీయులు చేసిన దాడిలో అమరత్వం పొందిన దళాలకు స్మారకంగా నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్డే) నిర్వహిస్తున్నామని, విధి నిర్వహణలో పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నోఒడి దిడుగులను ఎదుర్కొని అసువులు బాసిన పోలీసు అమరులకు ఘన నివాళులు అర్పించడంతోపాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మారుతున్న సమాజంలో భాగంగా టెక్నాలజీలో వచ్చిన మార్పుల దృష్ట్యా పోలీసు శాఖ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని, గతంలో సంఘ విద్రోహక శక్తుల నుండి మాత్రమే సవాళ్లు ఎదురయ్యేవని, సైబర్ ఎటాక్ ద్వారా టెక్నాలజీకి సంబంధించిన ఇతర అంశాల ద్వారా అనేక సవాళ్లను పోలీస్ శాఖ ఎదుర్కొంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. మారుతున్న పరిస్థితులను తెలంగాణ పోలీస్ నవీకరించుకుంటూ దేశంలోనే అత్యున్నత పోలీసుగా మన్నలను పొందుతుందని కలెక్టర్ అన్నారు.ఖాకీ యూనిఫామ్ త్యాగానికి, సేవకు ప్రతీకగా నిలుస్తుందనీ, కర్తవ్యాన్ని నిర్వర్తించడంతోపాటు సమాజానికి తోడ్పాటు అందించడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉంటుందని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ వివిధ విభాగాల పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అంది

స్తున్న సేవలపట్ల కలెక్టర్ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటామనీ, భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న హాట్ స్ప్రింగ్ అనే ప్రాంతం, అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని దేశవ్యాప్తంగా విధినిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైందనీ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను పోలీస్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవనీ, 1959 అక్టోబరు 21న డిఎస్పి కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పిఎఫ్ జవాన్లు హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదుర్కొని పోరాడిందనీ, ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారనీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ పవిత్రస్థలంగా రూపు దిద్దుకున్నదనీ, ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. పోలీసు

అమరవీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలను మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజాసేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడమని, ఉగ్రవాదం, నక్సలిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తిమీద సాము లాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించిందనీ, ఈ దశలో త్యాగాలకు భయపడకుండా వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని సాధించడం జరిగిందనీ, ఈ రోజు మనం సంఘ వ్యతిరేకులు క్రూరమైన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామనీ ఎస్.పి.అన్నారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 189 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులైనారనీ, తమ జీవితాలను త్యాగం చేసి మన దేశ ఐక్యతను, శాంతి భద్రతలను సంఘ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాదులు తీవ్రవాదుల దాడుల నుండి రక్షించారనీ, వారికి ఈవిధంగా ఘన నివాళి అర్పిస్తున్నామనీ,వారి అమూల్యమైన త్యాగాలను మనం మరచిపోకూడదనీ, వారి త్యాగాల వల్ల మన జాతి గర్వం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.అనంతరం పోలీస్ విధులలో ప్రాణాలను అర్పించిన వారి పేర్లు చదివి వారిని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు డి.ఎస్పీ.లు టి. సత్యనారాయణ, జి.వెంకటేశ్వర బాబు, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గాదె యాకయ్యకు బిఆర్ఎస్ నాయకుల నివాళి

కురవి, అక్టోబర్ 21, (మనం న్యూస్): కందికొండ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి సురేష్ తాతయ్య గాదె యాకయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో పరమపదించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, సీనియర్ నాయకులు బండి మాధవ్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వడ్డూరి మహేష్, కాట్యాల వీరన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు రావు, గాజ మల్లయ్య ,గాజ తిరుమల్, గాజ యుగెందేర్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి కోర్సి సృజన్ కుమార్ గద్దికొప్పుల అశోక్ తదితరులు గ్రామస్తులు పాల్గొని నివాళులు అర్పించారు

కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

పెద్దవంగర, అక్టోబర్ 21, (మనం న్యూస్)ః కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. శనివారం మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన బొట్టుమంచి ఆనంద్, చెన్నబోయిన రవి, ఉప్పరగూడెం గ్రామం నుండి పెద్ది కొమురయ్య, వెంకటయ్య, యాకయ్య, వెంకటేశం, రహీమ్‌లకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ,ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరామ్ సుధీర్, వెంకటరామయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్

- తెలంగాణ ఉద్యమంలో యువత పాత్ర కీలకం

భద్రాచలం, అక్టోబర్ 21, (మనం న్యూస్): భద్రాచలం నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్,భద్రాచలం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ పాల్గొని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగం ఉపాధి కల్పన వంటి ముఖ్య సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం చెందిందని, ఎంతోమంది ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్ చుట్టూ తిరిగి వయసు మీద పడి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మన ఉద్యోగాలు, మన నీళ్లు,మన నిధులు పేరుతో తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రంలో నిధులు వారి కుటుంబానికి, నీళ్లు వారి ఫామ్ హౌస్ లకే, నియామకాలు మంత్రి పదవులతో వారి కుటుంబానికి జరిగాయని విమర్శించారు. విద్యార్థిని, విద్యార్థులు వారికి పదేళ్లలో జరిగిన అన్యాయానికి కెసిఆర్ కు సరైన బుద్ధి చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని చిత్తూచిత్తుగా ఓడించి అధికారమదంతో విర్రవీగుతున్న బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, మన ఓటు ద్వారా మన ప్రభుత్వాన్ని మన నాయకుల్ని ఎంచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కోస్తేనే ప్రతి సామాన్యుడికి ప్రతి నిరుద్యోగి న్యాయం జరుగుతుందని తెలిపారు. విద్య, ఉపాధి అవకాశాలు మెరుగ అవ్వాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అన్నారు. ఈ సమావేశంలోడివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతరేల సుధీర్,డిస్ట్రిక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసముల్ల రాము,పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుందవరపు శ్యామ్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, కొల్లపూడి వరుణ్,కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట బెల్ట్ షాపు నిర్వాహకుల బైండోవర్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21, (మనంప్రతినిధి): కొత్తగూడెం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండలంలోని పడమటి నరసాపురం, మాచినపేట, కొమ్ముగూడెం, బేతాళపాడు, కాకర్ల గ్రామాలకు చెందిన (26) మందిని బెల్ట్ షాప్ నిర్వాహకులను జూలూరుపాడు తహసీల్దార్ ముందు ఎక్సైజ్ ఎస్ ఐ సాయికుమార్ బైండోవర్ చేసారు. ఈ విధుల నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాశరావు, సిబ్బంది కిరణ్, మౌనిక విధి పాల్గొన్నారు.

బీజేపీ విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలి

తొర్రూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ విజయం కోసం కార్యకర్తలలంతా సమిష్టిగా కృషి చేయాలి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు ఈసారి మంచి అవకాశం వచ్చింది కాబట్టి క్షేత్ర స్థాయిలో బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న నాయకులకు ఎవరికీ టికెట్ వచ్చినా అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.పార్టీ నిర్ణయమే శిరోధార్యం అని తెలిపారు.ఈసమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్,మోడెపల్లి సోమన్న,గడ్డం నరేందర్, చింతా స్రృజన్, అలిసేరి రవిబాబు వివిధ మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, కమ్మగాని శ్రీకాంత్, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, భాగాల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనిల్ భౌతికకాయానికి నివాళి

పెద్దవంగర, అక్టోబర్ 21, (మనం న్యూస్): పెద్దవంగర మండలంలోని ఔతాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ అనిల్ (32) అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీ నివాస్ అనిల్ భౌతికాయానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మర బోయిన రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, నాయకులు సుధాకర్, ప్రభాకర్, సోమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి, చాట్ల లక్ష్మీనారాయణ, నరసింహాచారి, వెంకటేష్, శివకు మార్ గౌడ్, రాజు, సందీప్, గోపాల్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

సాయిరాం హైటెక్ మల్టీ జిమ్ విద్యార్థుల ప్రతిభ

తొర్రూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): హైదరాబాద్‌లోని తెలంగాణ పవర్ ఫిట్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెంచ్ ఫ్రెష్ ఛాంపియన్షిప్ పోటీలలో తొర్రూర్ మండల కేంద్రానికి చెందిన సాయిరాం హైటెక్ మల్టీజిమ్ విద్యార్థులు ప్రతిభ చూ పారు. సబ్ జూనియర్ 65 కేజీల బెంచ్ ప్లస్ విభాగంలో మహ మ్మద్ షోయబ్ అలాగే జూనియర్ విభాగం 75 కేజీల బెంచ్ ప్లస్‌లో టి. రాజు మొదటి స్థానాలలో ఎంపికయ్యారు. నవంబ ర్ 22 నుండి 27వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిమ్ ట్రైనర్ రావుల వెంకటేష్ ఒక ప్రట నలో ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ వెంకట్ మాట్లాడుతూ మొదటిసారిగా తొర్రూర్ నుండి జాతీయ స్థాయి కి ఎంపిక అవుతున్న వీరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్న ట్లు తెలిపారు. తెలంగాణకు మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసు కు రావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి

తొర్రూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. తొర్రూరు మండలం ఫతేపురం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది ఏమీ లేదని ,కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద లక్షల కోట్ల అవినీతి పాల్పడ్డారని రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేటీఆర్, కెసిఆర్ ఖజానా నింపుకుంటే, పాలకుర్తిలో దగా దయాకర్ రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేని పనులు చేసి వేల కోట్ల రూపాయలు తన ఖజానాలో వేసుకున్నాడు. రాష్ట్రంలో కేడీని, పాలకుర్తిలో ఈ దొంగని తరిమికొట్టేందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండి ఒక సైనికుని లాగా పని చేయాలన్నారు.

పోలేపల్లి గ్రామంలో..

తొర్రూరు మండలంలోని పోలేపల్లి గ్రామంలో శనివారం గడపగడప

కు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలతో బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గ మత ఆలయంలో ప్రత్యేక నిర్వహించి అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఊసరవెల్లి దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలందరూ నడుం బించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షుడు ముత్తినేని సోమేశ్వరరావు, మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ నాయకుడు పయ్యావుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కోలాటం గ్రూప్ మహిళలకు చీరలు పంపిణీ

కేసముద్రం, అక్టోబర్ 21, (మనం న్యూస్): మండలం లోని కేసముద్రం విలేజీ చైతన్య నగర్ కాలనీకి చెందిన 25 మంది కోలాటం గ్రూప్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తామంతా వివిధ పార్టీ కార్యక్రమాల ప్రచారానికి వెళ్తామని, అందరికి ఒకే రకమైన చీరలు కావాలని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన మహిళలకు సద్దుల బతుకమ్మ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండగ అని,ఈ పండగ సందర్భంగా ఆడ బిడ్డలందరికి చీరలు అందజేసే అవకాశం నాకు కల్పించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తున్నానని తెలియజేశారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్ మాట్లాడుతూ సమ్మిగౌడ్ ఫౌండేషన్ ద్వారా సమ్మయ్య గౌడ్ చేస్తున్న సేవలను అభినందించారు.అనంతరం గ్రూప్ మహిళలు సమ్మయ్య గౌడ్‌ను, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు, చైతన్య నగర్ మహిళలు పందుల ఎల్లమ్మ,వళ్ళందాస్ ప్రమీల, గుడెల్లి పద్మ, భాగ్యమ్మ, సావిత్ర, కళమ్మ, సంధ్య, స్వప్న, యశోద, రేణుక, మహేశ్వరి, మంగమ్మ, ఎల్లమ్మ,సంధ్య, కౌలమ్మ, విజయ, అరుణ, శిరీష, వసంత, నిఖిత, సాగరిక, సంగీత, రాధ లు పాల్గొన్నారు.

మిరప రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బాధ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

కురవి, అక్టోబర్ 21, (మనం న్యూస్): మిరప పంటకు గుబ్బ తెగులు సోకి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్మాణ బాధ్యులు నల్లు. సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కొరివి మండల ప్రాంతంలో గుబ్బ తెగులు సోకిన మిరప పంటను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మిరప పంటను ఎన్నో ఆశలతో సాగు చేస్తున్న క్రమంలో గుబ్బ తెగులు సోకి పూత, కాత లేకుండా నిట్ట నిలువునా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనతో రకరకాల మందులను పిచకారి చేసినా లాభం లేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఉద్యానవన శాఖకు సంబంధించిన అధికారులు కళ్ళుండి చూడలేని కబోదిలా వ్యవహరించడం రైతాంగం పట్ల అధి

కారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే ఉద్యానవన అధికారులపై చర్యలను తీసుకోవాలని, పంట నష్టపరిహారాన్ని పరిశీలించి ఇప్పటికైనా రైతాంగానికి నష్టపరిహారం చెల్లించే విధంగా సిఫారసులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు, నాయకులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,కరణం రాజన్న, కురియాల వీరన్న, కృష్ణ, శివ, అశోక్ ,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు

తొర్రూర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): తొర్రురు మున్సిపాలిటీ: ఉషోదయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మాడు గుల రోహిత్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు రావణ వధయ తీరాజరావు పార్క్‌లో జరగనున్నాయి అలరించే నృత్యాలు, సినిమా ఆర్టిస్టులతో ప్రోగ్రామ్స్, మిమిక్రి మరియు అతిరథ మహారథులతో ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాలు కళ్ళు మిరు మిట్లు గొలిపే లైటింగ్‌తో ఇంకా అనేకమైన ప్రోగ్రామ్స్‌తో దసరా ఉత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు అలాగే విశిష్ట అతిథి రాష్ట్ర ఆరోగ్య ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావుపాల్గొంటారు ఈ సందర్భంగా మాడుగుల రోహిత్ మాట్లాడుతూ అందరికి దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు కుటుంబ సమేతంగా అందరూ హాజరయ్యి ఈ కార్యక్ర మాన్ని ఆస్వాదించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మద్యం సేవించి ఎలాంటి అవాంచనీయ ఘటనలకు పాల్పడొద్దని హెచ్చరించారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- ప్రజల ధన,మాన,ప్రాణాల రక్షణ గురించి అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు
- పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21, (మనం ప్రతినిధి): దేశ ప్రజల రక్షణ కోసం పోలీసులు చేసే త్యాగం వెల కట్టలేనిదని,ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి పిలుపునిచ్చారు.శనివారం పోలీస్ అమరవీరుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం 'పోలీస్ ఫ్లాగ్ డే' సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అమరవీరుల స్మారక స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా జిల్లా ఎస్పీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఈ సంవత్సరం కాలంలో దేశవ్యాప్తంగా అమరులైన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ టి సాయి మనోహర్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 1959 అక్టోబరు 21న పంజాబ్ కు చెందిన 21మంది ఐటిబీపి పోలీసులు సరిహద్దుల్లో చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా విధులు నిర్వర్తిస్తుడగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూ బాగాన్ని ఆక్రమించెందుకు ప్రయత్నించడంతో హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడరని, ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారన్నారు. హాట్ స్ప్రింగ్ అంటే వేడి నీటి బుగ్గ అని అర్థం కాని భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలంగా రూపు దిద్దుకుని, ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఇలా ప్రతి సంవత్సరం ఎంతోమంది పోలీసు అమరుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు సమాజం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నామని అలాంటి వారి త్యాగాలను స్మరించుకోవడం కోసం ప్రతి సంవత్సరం సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ప్రాణ త్యాగం చేసిన 189 మందిని స్మరిస్తూ వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి విచ్ఛిన్నకర శక్తులు, నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులను అరికట్టి ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి అమరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజాసేవకు అందరూ పునరంకితం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ ,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పీ రాఘవేందర్ రావు,ఇల్లందు డిఎస్పీ రమణ మూర్తి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య ఆర్ఐలు రవి, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, నాగేశ్వర రావు మరియు ఇతర సిఐలు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్‌లను గద్దె దించాలి : సిపిఎం

ములకలపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్): బిజెపి బిఆర్ఎస్‌లను గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో పాడియం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ మతోన్మాదాన్ని ఎజెండాగా చేసుకుని ఉన్నత వర్గాలకు లాభం చేకూర్చుతూ పరిపాలన చేస్తున్న బిజెపిని, వాగ్దానాలు ఇచ్చి అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలనుమోసంచేస్తూ గత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్‌లను గద్దె దించాలని లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఏకంకావాలని అన్నారు. కమ్యూనిస్టులు సహకారం లేకుండా ఏ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు అవసరమని, అవకాశం వాద రాజకీయాలను అరికట్టాలని అందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు నాయకులు గౌరీ నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, గొగ్గల ఆదినారాయణ, గోపగాని లక్ష్మీ నరసయ్య, కుంజా రాంమూర్తి, తిరుపతమ్మ, డిష్ రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రికి వస్తున్న బాలరాముడు

- రథయాత్రకు ఏర్పాట్లు చేసిన శ్రీనృసింహ సేవా వాహిని

భద్రాచలం, అక్టోబర్ 21, (మనం న్యూస్): దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు భార్గవ పిక్చర్స్ వారు తయారుచేసిన విగ్రహం అయోధ్యలోని సరయు నదీ తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ఠ కానున్న బాలరాముని విగ్రహాన్ని నేడు (ఆదివారం) ఉదయం 8 నుండి 10 వరకు భక్తుల సందర్శనార్థం తీసుకు రానున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ అయోధ్య అథారిటీ వారు నిర్ణయించిన సరయు నదీ తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ఠ కానున్న బాలరాముణ్ణి దక్షిణ అయోధ్యగా విరాజల్లుతున్న భద్రాద్రి దివ్య క్షేత్రానికి వచ్చి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించాలని ఆ అదృష్టం ప్రతి ఒక్క రామభక్తునికి దక్కాలని, అన్నారు భద్రాద్రి దివ్య క్షేత్రానికి తీసుకురానున్నట్లుతెలియజేశారు. ఈ బాల రాముని రథయాత్రలో భక్తులు,ప్రముఖులు, రామభక్తులు, ప్రతి ఒక్క హైందవ ధర్మ సంఘ సభ్యులు తప్పనిసరిగా స్వామి వారికి అంగరంగ వైభవంగా స్వాగతం పలకాలని, బాల రాముని దర్శనం కేవలం మూడు గంటలు మాత్రమే ఉంటుంది ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, తదనంతరం బాల రాముని విగ్రహం వివిధ ప్రాంతాల మీదుగా అయోధ్యకు చేరుకుంటుంది కావున భక్తుల గమనించి ఇది మన అందరికీ ఆ రామచంద్ర మూర్తి ప్రసాదించిన వరంగా భావించి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించి తరించగలరు. ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదో రోజుకి చేరిన బతుకమ్మ వేడుకలు

- లలిత త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ దర్శనం

కరకగూడెం, అక్టోబర్ 21 (మనం న్యూస్): తెలంగాణ ప్రతీక ప్రతి ఆడబిడ్డ ఆనందంగా జరుపుకునే పూల పండగ అంగరంగ వైభవంగా ప్రారంభమై ఎనిమిదవ రోజుకు చేరింది. బతుకమ్మ పండుగలో వెన్నముద్దల బతుకమ్మ ఇప్పటికే ఏడు రోజుల బతుకమ్మ వేడుకలు ముగిశాయి. వాటిలో ఎంగిలిపువ్వుబతుకమ్మ, అటుకల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నాన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ వేడకలు ముగిశాయి.ఇక బతుకమ్మ పండుగలో 8వ రోజును వెన్నముద్దల బతుకమ్మ'గాబతుకమ్మను ఆరాధిస్తారు. తంగేడు, గునుగు, చామంతి, గులాబీ, గడ్డి పువ్వు, మొదలైన పువ్వులతో ఎనిమిది అంతరాలను బతుకమ్మగా పేర్చి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆట, పాటలతో బతుకమ్మ ఆడి చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. ఈరోజు వాయనంగా నువ్వులు, బెల్లం కలిపి ప్రసాదంగా పెడుతారు. అనంతరం డప్పు వాయిద్యాలతో డిజె పాటల తో బతుకమ్మను గద్దెకు చేర్చి చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పాటలు పాడుతూ ఆహ్లాదకరంగా నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. గౌరీ దేవికి పూజ చేసి తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ ప్రాంత బతుకమ్మను ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో బతుకమ్మ పండగ నిర్వహించడం గర్వకారణం.

సంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్‌కి రెండు కళ్ళు

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

పినపాక, అక్టోబర్ 21, (మనం న్యూస్): సంక్షేమం అభి వృద్ధి బీఆర్ఎస్ పార్టీకి రెండు కళ్ళని ప్రభుత్వ విప్ రేగా కాంతా రావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లి గ్రామపంచాయతీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దళితులు గిరిజనులను బీసీలను గుర్తించిన ఏ కైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పేద దళితులకు 10 లక్షల అందించి ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంబేద్కర్ కొమరం భీమ్ ఆశయాలు నెరవేరాలంటే మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, బీసీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ యగ్గడి శ్రీరామ్, బొడా ఈశ్వర్, బత్తుల నంద కుమార్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామవరం ప్రజల తలరాతలు మారవా

- వరుసగా ఇద్దరు చైర్ పర్సన్ లు ఉన్నా అభివృద్ధి ఏది
- భూ యాజమాన్య హక్కు కల్పించలేని దౌర్భాగ్యం
- ఒక మున్సిపాలిటీకి రెండు చట్టాలా ?
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21, (మనం ప్రతినిధి): పారిశ్రామిక ప్రాంతమైన రామవరం ప్రజల తలరాతలు మాత్రం ఎందుకు మారటం లేదని, అధికార మార్పిడితోటే ఇది సాధ్యమవుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ తెలిపారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి రామవరం 6వ,7వ,8వ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ, రామవరం ప్రాంతం నుంచి వరుసగా ఇరువురు మహిళలు చైర్ పర్సన్‌లుగా కొత్తగూడెం మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఇక్కడి ప్రజల తలరాతలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో యేళ్లుగా స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలకు భూ యాజమాన్య హక్కు చట్టం కల్పించడంలో స్థానిక ఎమ్మెల్యే వనమా, మున్సిపల్ చైర్ పర్సన్, పాలక పక్షం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రామవరం ప్రాంత ప్రజలు ఒక మున్సిపాలిటీలోనే ఉంటూ రెండు చట్టాల పరిధిలోకి రావడం ఏంటో ఇప్పటికీ అంతుచిక్కందిగా ఉందని అన్నారు. గత అనేకసార్లు ఈ విషయమై బీఎస్పి పార్టీ ఆధ్వర్యంలో పలు ఆందోళనలు చేసినట్లు గుర్తు చేశారు. ఒక్క మున్సిపాలిటీకి రెండు చట్టాలు ఎలా వర్తిస్తాయో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రజల తలరాతలు మారాలంటే అది బీఎస్పీ తోటే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీఎస్పీ పార్టీ గెలిచి తీరుతుందని రామవరం ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించి తీరుస్తామని కామేష్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, అసెంబ్లీ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి నాగుల రవికుమార్, వినయ్, అల్లకొండ శరత్,శచేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

40 సంవత్సరాల నుండి నన్ను ఆదరిస్తున్నారు

- ఈసారి మరొక్కసారి ఆదరించండి
- ఒక పాలేరులా మీకు సేవచేస్తా
- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21, (మనం ప్రతినిధి): 40 సంవత్సరాల నుండి కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు, ఈ సారి మరొక్కసారి ఆదరించండి ఒక పాలేరులా మీకు సేవచేస్తానంటూకొత్తగూడెం ఎంఎల్ఏ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం నియోజకవర్గంలోని పెనగడప, అంబేద్కర్ నగర్, రాంపూర్, వనమా నగర్లో ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వనమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, పెనగడప ప్రాంతంలో ప్రతిఅభివృద్ధి కార్యక్రమాన్ని నా హయాంలో జరిగింది. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యమని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి అందచేయడమే నా లక్ష్యమని, మీ పాలేరుగా పనిచేసేందుకు మీ ముందుకు వచ్చాననిపెద్ద మనసుతో నన్ను ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపించాలని ప్రజలను వనమా అభ్యర్థించారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామ పంచాయతీ పరిధిలో విస్తృతంగా ఎమ్మెల్యే వనమా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలు, మేళతాళాలతో ఎదురేగి వనమాకు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజల మనిషి వనమా అని, మేమందరం నీ వెంటనే ఉంటామని ప్రజలు, అభిమానులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, సుధీర్ఘ రాజకీయ జీవితంలో నియోజకవర్గ అభివృద్ధేలక్ష్యంగా ముందుకు సాగానని, ప్రజలు నానుంచి ఏమి కోరుకుంటున్నారో అదే చేశానని స్పష్టం చేశారు. ప్రజల అండదండలు, ప్రోత్సాహంతోటే ఇంకా నవయువకుడిలా పనిచేసే అదృష్టం భగవంతుడు నాకు ఇచ్చాడని ఆయన అన్నారు. ఒక పక్క ప్రజా సంక్షేమం, మరొకపక్క అభివృద్ధిబాట ఈ రెండు నా కళ్లలాగా భావించానని, ప్రజల మద్య నిత్యం ఉంటూ ప్రజా సమస్యల కోసం శ్రమిస్తున్నానని వనమా తెలిపారు. నాకు వెన్నంటి ఉండి, నియోజకవర్గ ప్రజలు అనేకసార్లు నన్ను అసెంబ్లీకి పంపారు. మరొకసారి సి.ఎం. కేసిఆర్ వద్ద పనిచేసే అవకాశాన్ని వచ్చే అసెంబ్లీ ఎన్నికల ద్వారా నాకు కల్పించాలని ప్రజలను ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో దేవుడి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం మరొకసారి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసే అవకాశం ప్రజలు కల్పించాలని ప్రజలను వేడుకున్నారు. గతంలో మాదిరిగానే మీలో ఒకడిగా నన్ను ఆశీర్వదించి, ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ప్రజలకు విన్నవించారు. పెనగడప, రాంపూర్, అంబేద్కర్ నగర్, వనమా నగర్లోపలు సి.సి రోడ్లు, పలు డ్రైన్లు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం వంటివి ప్రజలకు నేనే కల్పించానని అన్నారు. పెన్షనర్లకు బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రూ.2016 పెన్షనన్ను మన ముఖ్యమంత్రి కేసిఆర్ రూ.5016 పెంచడం జరుగుతుందని, అదేవిధంగా రేషన్షాపు ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని, అదేవిధంగా రైతుబంధువు రూ.16వేలకు పెంచుతామని, ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.15లక్షలు పెంచుతామని మన ముఖ్యమంత్రి మానిఫెస్టో విడుదల చేశారని ఎమ్మెల్యే వనమా ప్రజలకు వివరించారు. కావున ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి, కొత్తగూడెం నియోజకవర్గంలో నన్ను, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసిఆర్ను గెలిపించాలని ఎమ్మెల్యే వనమా ప్రజలను కోరారు. కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వనమా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడివైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, చుంచుపల్లి ఎంపిపి బాదావత్శాంతి, సొసైటి చైర్మన్ మండే హనుమంతరావు, ఎ.ఎం.సి చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటి చైర్మన్ బత్తుల వీరయ్య, రైతు సమన్వయకమిటి చైర్మన్ కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జేవిఎస్ చౌదరి, జిల్లా నాయకులు కాసుల వెంకట్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సర్పంచులు ఇస్లావత్ జగదంబా, మాళోత్ కవిత, ఎంపిటిసి అచ్చ నాగమణి, హమీద్, టిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు ఎస్.అనుదీప్, అచ్చ నరేందర్, బాసిరెడ్డి, ఉపసర్పంచ్ సంతోష్, నాగరాజు, నిమ్మల సాగర్, అజీజ్ ఖాన్, పాటిసుధాకర్, ఎనిగంటి శ్రీను, తగరం శ్రీను, దుర్గా మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాచాతి ప్రజల పోరాటానికి జేజేలు

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

ఖమ్మం, అక్టోబర్ 21, (మనం న్యూస్): తమిళనాడు రాష్ట్రంలోని వాచాతి గ్రామ ప్రజలపై ఫారెస్ట్ అధికారులు పోలీసులు దారుణంగా దాడి చేసిన ఘటనలో హైకోర్టులో సుదీర్ఘకాలం కేసు నడిచి 269 మంది దోషులుగా నిర్ధారించారని, 126 మంది అటవీ సిబ్బంది 84 మంది పోలీసులు రెవెన్యూ అధికారుల హైకోర్టు శిక్షలు విధించిందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. అత్యాచారానికి గురైన ప్రతి మహిళకు 10 లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఇంతటి పోరాటం నిర్వహించి విజయం సాధించిన వాచాతి మహిళలకు ప్రజలకు ప్రజా సంఘాలు అభినందనలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఖమ్మం సుందరయ్య భవనంలో వాచాతి ప్రజల విజయోత్సవ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సభలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం, కెవిపిఎస్ జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు పొన్నం వెంకటేశ్వరరావు కళ్యాణం వెంకటేశ్వరరావు ఎం సుబ్బారావు బండి పద్మ యర్రా శ్రీనివాసరావు నందిపాటి మనోహర్ బండి రమేష్ పి సంగయ్య తేలప్రోలు రాధాకృష్ణ ప్రతాపనేని వెంకటేశ్వరావు వాసిరెడ్డి వరప్రసాద్ ఎస్ కె వి ఏ మీరా వాసిరెడ్డి వీరభద్రం ఆర్ ప్రకాష్ వత్సవాయి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగు రూమును ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21, (మనంప్రతినిధి): ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగు రూమును జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ప్రియాంక అల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శాసనసభ ఎన్నికలు నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నదని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా పటిష్ట తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఆ క్రమంలో లభించిన నగదు, విలువైన బహుమతులు తదితర సామాగ్రినిట్రెజరీ అధికారుల పర్యవేక్షణలో ఉంచేందుకు స్ట్రాంగు రూము ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్ట్రాంగు రూం వద్ద పటిష్ట 24 గంటలు పటిష్ట పోలీసు బందోబస్తు, నిరంతర నిఘా ఉంటుందని చెప్పారు.ఎన్నికల షెడ్యూలు ప్రకటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయంలో స్ట్రాంగు రూము ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించామని, సత్వరమే అందుబాటులోకి తెచ్చినందుకు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, సహకార అధికారి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, ఏటిఓ మీనాక్షి, ఎస్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా దేవి నవరాత్రుల మహా అన్నదానం

మణుగూరు, అక్టోబర్ 21, (మనం న్యూస్): మణుగూరు మండలం సుందరయ్య నగర్ నందు కనకదుర్గమ్మ అమ్మవారి తృతీయ నవరాత్రులు మహోత్సవం కార్యక్రమం భాగంగా అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. మణుగూరు సుందరయ్య నగర్ నందు దసరా నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం నుండి అమ్మవారి నవరాత్రులు జరుగుతున్నాయి. కనకదుర్గమ్మ అమ్మవారు తొమ్మిది రోజులపాటు అమ్మవారి రోజుకొక అవతారంలో దర్శనమిస్తు తొలి రోజు ఆదివారం బాలా త్రిపుర సుందరి ఆకారంలో మొదలుకొని విజయదశమి రోజు అలంకారాలతో అమ్మవారి దర్శనం ఇవ్వనున్నారు సుందరయ్య నగర్‌లో భక్తులు పెద్ద ఎత్తున భవాని మాల ధారణ వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది వారిచే ప్రతి రోజు జరగాల్సినటువంటి కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధాలతో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కుంకుమ పూజ అమ్మవారికి ప్రతిరోజు ఒక ప్రసాదం సమర్పించడం జరుగుతుంది అమ్మవారి భక్తి పాటలతో సుందరయ్య నగర్‌లో మారుమోగుతున్నాయి అమ్మవారి ఆశీర్వాదంతో సమస్త ప్రజానికం మంచి జరగాలని ఆ అమ్మవారిని సుందరయ్య నగర్ కమిటీ వారు కోరుకుంటున్నారు.

ఐపీఎస్ అధికారుల బదిలీలు

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): తెలంగా ణలో పలు వురు ఐపీఎస్ అధి కారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి శుక్ర వారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా ఐపీఎస్ నితికా పంత్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియమితులయ్యారు. 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన నితికా పంత్ ప్రస్తుతం సైబరాబాద్ మహిళా సెప్టెంబరు డీసీపీగా ఉన్నా రు. అయితే పోలీసు శాఖలో టాస్క్‌ఫోర్స్ కీలకం. ఇంతటి కీలకమైన టా స్క్‌ఫోర్స్‌కు డీసీపీగా మహిళ నియామకం కావడం ఇదే తొలిసారి. ప్రస్తు తం టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్న రాధాకిషన్‌రావు బదిలీ అయ్యారు. పద వీ విరమణ తర్వాత కూడా నాలుగేళ్లుగా ఆ పదవిలో కొనసాగుతున్నా రు. తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సుదీర్ఘకాలంగా కీలక టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న రాధాకిషన్ రావుపై ఈసీ చర్యలు తీసుకుంది. ఈసీ ఆదేశాల మేరకు ఆయనను ఆ బాధ్యత నుంచి తప్పించారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి సాన్నిహిత్యం ఉన్నందునే రాధాకిషన్‌రావును త ప్పించారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈసీ తొలగించిన మరో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవిని కేటాయించింది. ఆయన టిఎస్‌పిఏ జాయింట్ డైరెకర్‌గా నియమితుల య్యారు. ఇటీవల ఆయనను వరంగల్ కమిషనర్ పోస్టింగ్ నుంచి తొల గించిన సంగతి తెలిసిందే. టీఎస్పీఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ రాజేంద్రప్రసా ద్, గ్రే హౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐడీ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి డీసీపీ సునీతామోహన్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రోహిత్ రాజ్, హైదరా బాద్ ట్రాఫిక్ డీసీపీ ఆర్.వెంకటేశ్వర్లులకు ప్రభుత్వం పోస్టింగ్ ఆర్డర్లు ఇ చ్చింది. అయితే. ఈసీ వేటుకు గురైన మరో ఇద్దరు సీపీలు సీవీ ఆనంద్, సత్యనారాయణలకు పోస్టింగ్ ఇవ్వకపోవడం గమనార్హం.

రెండో రౌండ్‌లో ఐపీఎస్ అధికారులను బదిలీ..

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాల మేరకు తెలంగాణ పోలీ సులు, ప్రత్యేకించి నగరానికి చెందిన అత్యున్నత పోలీసు సిబ్బందిని బది లీ చేసి కొత్త పాత్రల్లో నియమించారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, టా స్స్‌ఫోర్స్, హైదరాబాద్ సిటీ, సి.రాధాకృష్ణ తక్షణమే అమల్లోకి వచ్చారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ నిర్ణయించిన విధంగా అధికారికి పోస్టు బాధ్యతలు అప్పగించాలని కూడా ఆదేశించారు.

ఇతర బదిలీలు..

1.గ్రే హౌండ్స్ గ్రూప్ కమాండర్ బిరుదరాజు రోహిత్ రాజు హైదరా బాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా బదిలీ అయ్యారు.

2. బి.బాలస్వామి, డిసిపి, స్పెషల్ బ్రాంచ్, రాచకొండ, హైదరాబా ద్, సౌత్ వెస్ట్ జోన్, డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ చేయబడి, పోస్ట్ చేయబడ్డారు.

3. నితికా పంత్, డిసిపి, మహిళా భద్రత, సైబరాబాద్, హైదరాబా ద్ టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బదిలీ చేయబడింది.

4.హైదరాబాద్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) జాయింట్ డైరె క్టర్ డాక్టర్ చేతన మైలభతుల పెద్దపల్లి, రామగుండం కమీషనరేట్లోని డి ప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)గా బదిలీ చేయబడ్డారు.

5. తరుణ్ జోషి, ఐజీపీ, శిక్షణ, హైదరాబాద్, బదిలీ చేయబడి, రా చకొండ జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా నియమించబడ్డారు.

మొదటి రౌండ్..

1.అక్టోబర్ 11, తొలి రౌండ్‌లో ఎన్నికల సంఘం తెలంగాణలోని 25 మంది పోలీసు కమీషనర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, తొమ్మిది మంది జిల్లా మెజిస్ట్రేట్లు, నలుగురు కార్యదర్శులు, ప్రత్యేక కార్యదర్శులతో సహా పలువురు పోలీసు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

2.బదిలీ అయిన అధికారులను వెంటనే వారి సంబంధిత జూనియ ర్లకు బాధ్యతలు అప్పగించాలని పోల్ ప్యానెల్ కోరింది. షంట్ అవుట్ అ యిన వారి స్థానంలో గురువారం సాయంత్రంలోగా అధికారుల బృందా న్ని పంపాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

3. రాష్ట్రంలో 13 మంది ఎస్పీలు, పోలీసు కమిషనర్లను బదిలీ చేస్తూ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు బదిలీ అయిన 13 మం ది పోలీసు అధికారుల్లో తొమ్మిది మంది నాన్ క్యాడర్‌పోలీసుఅధికారులు.

4. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్లు బదిలీ అయ్యారు. పనితీరు మరియు సంబంధిత ఇన్పుట్లను అంచనా వేసిన త ర్వాత, తెలంగాణలోని రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భు వనగిరి, నిర్మల్ జిల్లాల్లోని నలుగురు డీఈఓలను కూడా బదిలీ చేశారు.

భూమిని కాపాడుకుందాం.. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దాం

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): పర్యావరణానికి ప్రమాదంగా మారిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందం గా నిషేదించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై డా. బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఒకరోజు వర్క్ షాప్‌ను ఆమె ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పో ల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ రాజీవ్ శర్మ తోపాటు సచివాలయం లోని వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యద ర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడకాన్నిఅలవాటు చేసుకోవాలని సూచించారు సీఎస్ శాంతి కుమారి. ప్లాస్టిక్ నిషేధం పై ఇప్పటికే ప్ర భుత్వం పలు ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్లాస్టి క్ నిషేధాన్ని సచివాలయ స్థాయిలో స్వచ్ఛందంగా పాటించడం ద్వా రా ఆదర్శంగా నిలవాలని కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం వి నియోగిస్తున్న ప్లాస్టిక్ లో కేవలం 9 శాతం మాత్రమే రీ-సైక్లింగ్ జరు గుతోందని, మిగిలిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాలు, చెరువులు, నదీ జ లాల్లో కలుస్తూ జీవనానికి పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆం దోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే, రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 17 లక్షల మంది స్వయం సహాయక బందాల మహిళ లతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై పౌరులను చైతన్య పరుస్తున్నా మని తెలిపారు. అదేవిధంగా, ప్రతీ గ్రామంలో చెత్త నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేస్తున్నామని వివరించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని సచివాలయంలో స్వచ్ఛందంగా నిషేధించి, ప్రత్యామ్నా యాలను వాడడం ద్వారా కార్యదర్శుల నుండి, ప్రతీ అధికారి, ఉద్యో గులు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ప్రధానంగా, వాటర్ బాటి ళ్లు, కవర్లు, ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, స్ట్రాలలో ప్లాస్టిక్ ఎక్కువగా వా డుతున్నారని, వీటి స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువులు వాడాలని కో రారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల ఇది సాధ్యం కాదని, స్వచ్ఛం దంగా సామాజిక బాధ్యతతో పాటించాలని అన్నారు. ఇక రాష్ట్రాన్ని సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యక్తిగతంగా కషి చేయాలని కాలుష్య నివారణ మండలి చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ పిలుపుని చ్చారు. ప్లాటిక్ నిషేధంపై ఇప్పటికే జిల్లా స్థాయిలో కమిటీలున్నాయ ని, ప్రజా చైతన్య కార్యక్రమాలను మరింత విస్తత స్థాయిలో చేపట్టా లని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో వినియోగించే ప్రత్యామ్నా య వస్తువులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సి.ఎస్ శాంతి కుమారి ప్రారంభించగా, ఈ వర్క్ షాప్‌కు హాజరైన కార్యదర్శులు, ఉన్నతాధి కారులు సందర్శించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి భూమిని కా పాడుకొందాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను ఈ సం దర్భంగా సి.ఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ ఆవిష్కరించారు.

నన్ను చంపేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం

- సుపారీ గ్యాంగ్‌ను రంగంలోకి దింపారు
- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు సంచలన వ్యాఖ్యలు

మంచిర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఎన్నికల స మయం దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే తనను చంపాలని సుపారీ గ్యాంగ్ పక్కా రాష్ట్రాల నుండి రంగంలోకి దింపారని. జిల్లాలో అలజడి రేపి లబ్ది పొందాలని చూస్తున్నార ని సంచలన ఆరోపణలు చేశారు. ఆ మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు ఇప్పుడు ఆ నియోజకవర్గం వర్గంలో తీవ్ర చర్చకుదారితీశా యి. ఇంతకీ ఎవరా నేత.. ఆయన చేసిన ఆరోపణల్లో నిజ మెంత. మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు సి ట్టింగ్ ఎమ్మెల్యే కం బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు పై సంచలన ఆరోపణలు చేశారు. తనను హతగయ చేసేందు కు నియోజక వర్గంలో విద్వంసం సష్టించేందుకు.. ఎమ్మెల్యే ది వాకర్ రావు ఆయన కొడుకు విజిత్ రావు కలిసి కుట్రలు ప న్నారని. రాయలసీమ, ఆంధ్ర ప్రాంతం నుంచి సుపారీ గ్యాం గ్‌ను రంగంలోకి దింపారని సంచలన ఆరోపణలు చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో ఘర్షణలు చెలరేగేలా చేసి శవ రాజకీయాలతో లబ్ది పొందాలని కుట్రలు పన్నుతున్నారని ఎ మ్మెల్యే దివాకర్ రావు పై మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ మంచి ర్యాల అభ్యర్థి ప్రేంసాగర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్ర వారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ప్రేమ్ సాగర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నిక ల్లో ఓటమి తప్పదని గమనించిన ఎమ్మెల్యే దివాకర్ రావు.. గుంటూరు, కర్నూల్ నుంచి గుండాలను తీసుకువచ్చాడని.. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే వారికి రెండు నెలలుగా ఆశ్ర యం ఇచ్చాడని.. వారి అడ్రస్ లతో వివరించారు మాజీ ఎమ్మె ల్సీ ప్రేంసాగర్ రావు. రానున్న ఎన్నికల్లో గొడవలు, అలజడ లు సష్టించి మంచిర్యాల జిల్లా ప్రజలను భయపెట్టేందుకు భా రీ కుట్ర పన్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం వారి ఆచూకీ బయటపడడంతో మకాం మార్చారని%్రా% తనపై భౌతిక దాడులు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే దివాకర్ రావు పాలనలో నియోజకవర్గం లో గంజా యి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగాయని.. యువత మ త్తుకు బానిసలు అయ్యారని ఆరోపించారు. మంచిర్యాల లో ఈయన పాలనలో నడి రోడ్డు సుపారీ హత్యలు జరిగాయని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు పట్టపగలు బహి రంగంగా మహిళను హత్య చేశారని.. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహిళను దారుణంగా హత్య చేశారని.. రియల్ ఎస్టేట్ గొడవ లో ఆయన బంధువు సైతం హత్యకు గురయ్యారని.. ఇవన్నీ సుపారీ హత్యలే అని మరోసారి అలాంటి అలజడినే ఈ ఎన్ని కల సమయంలో చేయాలని కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రేంసాగర్ రావు.అయితే ప్రేంసాగర్ రావు చేసిన కామెంట్స్ పై ఎమ్మెల్యే దివాకర్ రావు ఎలా స్పందిస్తారన్నది నియోజకవ ర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికల సమయంలో చేసిన కామెంట్స్ కావడంతో ఎలక్షన్ కమిషన్ ఫోకస్ చేస్తుందా.. ? ఈ కామెంట్స్‌ను సీరియస్‌గా తీసుకుంటుందా లేదా చూడాలి.

వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మేనిఫెస్టో

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఇప్పటికే ఆరు గ్యారెం టీల హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తమదే విజయం అం టూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధిం చిన జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ లో ఎన్నికల ప్రచారం చేస్తూ.. వచ్చే ఎన్నికల్లో తమ అధికారం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల ప్రకటనతో తమదే అధికారం అని భావిస్తున్న కాంగ్రెస్. ఈ హామీలు సరిపోవని మరికొన్ని హామీలు ఇ చ్చేందుకు మేనిఫెస్టో రూపంలో సిద్ధమవుతోంది. తెలంగాణ ఎన్నికల వేళ ఓటర్లపై రాజకీయ పార్టీలు వరాలు జల్లులు కురిపిస్తామని హామీ ఇస్తున్నా యి. తమ పార్టీకి అధికారం అప్పగిస్తే.. ఏం చేయాలో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీనీ ఏర్పాటు చేసుకుని మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆ క మిటీ అధ్యక్షుడిగా చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ కమిటీకి మానిఫెస్టో రూపకల్ప నపై పూర్తి స్థాయి అధికారాలు ఇచ్చింది. ఇప్పటికే మేనిఫెస్టో రూపకల్పన కోసం అనేక జిల్లాల పర్యటనతో పాటు హైదరాబాద్‌లో అనేక సంఘాల నుంచి వినతులు తీసుకున్నది మేనిఫెస్టో కమిటీ. అయితే అనేక చర్చిల త ర్వాత ఇప్పుడు అమలవుతున్న పథకాలను మరింత మెరుగుపరుస్తూ.. మ రికొన్ని విధానపరమైన నిర్ణయాలు, అభివద్ధి పనుల శంకుస్థాపనకు సం బంధించిన డిటెయిల్ రిపోర్ట్ మేనిఫెస్టోలో ఉంటుందని మేనిఫెస్టో కమిటీ చెబుతోంది. వచ్చే వారం అధికారికంగా మానిఫెస్టో విడుదల చేస్తామని మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు తెలిపారు. అనేక సమస్యలకు పరి ష్కారంతోపాటు కొత్త హామీలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వబోతుందని అయిన చె ప్పారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలు కాకుండా కొత్తగా కొన్ని హామీలు ఉండబోతున్నాయని స్పష్టం చేశారు. మా గ్యారెంటీలు సాధ్యం కాదని బీ ఆర్ఎస్ చెప్తూనే మా గ్యారెంటీలలో మార్పులు చేసి బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించింది అని తీవ్రంగా ఆరోపించారు. సింగరేణి కార్మికులతో పాటు ఉద్యోగుల విషయంలోనూ ఒక స్పష్టమైన వైఖరిని కాంగ్రెస్ పార్టీ మేనిఫె స్టో రూపంలో తెలపాలని అనుకుంటున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. దీం తో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎటువంటి అంశాలు ఉంటాయని ఆసక్తి నెల కొంది. తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారతున్నారు. ఆదిలాబా ద్‌లో హస్తం పార్టీ ఆశావహులు హై టెన్షన్ వాతావరణం కొనసాగుతుంది. కేవలం 3 నియోజకవర్గాలు మాత్రమే టికెట్లు ఫైనల్ కాగా.. మిగిలిన ఏ డు నియోజకవర్గాల్లో ఇంకా టికెట్లు ఖరారు కాకపోవడంతో ఉత్కంట రేపు తోంది. కొత్తగా పార్టీలోకి చేరుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలతో పాత నే తల్లో సైతం మరింత పీక్ కు చేరుతుందంట. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంట్రీతో తమ టికెట్ ఎక్కడ గల్లంతవుతుందో అని తెగ ఆందోళన చెందుతున్నా రంట ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ ఆశావహులు. మారుతున్న రాజకీయ సమీకరణాలతో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల్లో కొత్త ఆందోళన మొదలైంది. కనీసం సెకండ్ లిస్టులో అయినా తమ పేర్లు ఉంటాయో లే దో ప్రచారం చేసుకోవాలో లేదో అని ఆందోళన చెందుతున్నారు కాంగ్రెస్ నేతలు. అధికార పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంటే.. తాము మాత్రం ఇంటికే పరిమితం కాకతప్పడం లేదని.. ఎప్పుడు ఏ నిమిషాన ఏ సమా చారం వినాల్సి వస్తుందో అని వణికిపోతున్నారంట. ఆయా నియోజకవ ర్గాల ఆశావాహుల ఆశలు దక్కేనా.. లేదా సిట్టింగ్ ఎమ్మెల్యే లు, మాజీ ఎ మ్మెల్యేల ఎంట్రీతో ఆశలు గల్లంతవడం ఖాయమా అన్న అంశాలు ఆసక్తి రేపుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పదికి పది నియోజకవర్గాల్లో వి జయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది కాంగ్రెస్ అదిష్టానం. అధినాయక త్వం ఆలోచన ఎలా ఉన్నా.. టికెట్ల ఖరారు ఆలస్యం అవుతుండటంతో ఆశావహుల్లో మాత్రం టెన్షన్ పీక్స్ చేరుతుంది. ఫస్ట్ లిస్ట్‌లో ఎలాంటి వ ర్గపోరు లేని మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్ స్థానాలను మాత్రమే ఖరారు చేసింది అధిష్టానం. మిగిలిన ఏడింటిలో టికెట్ పోటీ తీవ్రంగా ఉండటం, వర్గ పోరు అంతకు మించి అన్నట్లుగా ఉండటం.. ఇది చాలదన్నట్టు బీ ఆర్ఎస్‌లో టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం హస్తం తీర్థం పుచ్చు కోవడంతో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించే రెండవ లిస్ట్‌పై హై టెన్షన్ నెలకొంది. ఎవరికి టికెట్ దక్కుతుందో. ఎవరి బరిలో నిలుస్తారో. టికెట్ రాకపోతే మా పరిస్థితి ఏంటో. అన్న ఆందోళనే ఆశావ హుల్లో కనిపిస్తోంది. దీంతో ప్రచారానికి పులిస్టాప్ పెట్టి అధిష్టానం కబురు కోసం ఎదురుచూస్తున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ నే త కందిశ్రీనివాస్ రెడ్డి, బోథ్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఖానాపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్, ఆసిపాబాద్ లో శ్యాంనాయక్, ముధోల్‌లో మాజీ ఎమ్మెల్యే నారయణ రావు పటేల్‌ల ఎం ట్రీతో ఇన్నాళ్లు తమకే టికెట్ పక్కా అనుకుని గల్లీ గల్లీ చుట్టేసిన నేతలు డైలామాలో పడక తప్పలేదు. పారాచూట్ నేతలకే టికెట్లు దక్కితే ఇక మా దారి గోదారే అన్న ఆవేదన సైతం వ్యక్తం చేస్తున్నారు.

దీంతో నిన్న మొ న్నటి వరకు విస్తతంగా గడపకు గడపకు ప్రచారం చేసిన నేతలు సైతం టికెట్ల ప్రకటన వరకు ఎదురు చూడాల్సిందే అని సైలెంట్ అయిపోయా రంట. ఒక వేళ టికెట్ రాకుంటే ఏం చేయాలన్న విషయంపై అనుచరులు, కార్యకర్తలతో విస్తత చర్చలు సైతం కొనసాగిస్తున్నారంట. మరోవైపు కా మ్రేడ్లతో పొత్తుల నేపథ్యంలో చెన్నూరు నియోజక వర్గం సీపీఐకి వెళ్లనుం దన్న సమాచారంతో ఇన్నాళ్ళు కోటి ఆశలతో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ చె న్నూరు విషయంలో తీవ్ర ఆవేదనతో కొనసాగుతుంది. టికెట్ గల్లంతు స మాచారంతో ఇన్నాళ్లు గల్లీ గల్లీ చుట్టేసిన నేతలు ఒక్కసారిగా డీలా ప డిపోక తప్పలేదు. టఉమ్మడి ఆదిలాబాద్ లో మెజారిటీ స్థానంలో నెగ్గా ల్సిందే అనే అంచనాలతో ఉన్న హస్తం అధిష్టానం. చివరికి ఎలాంటి నిర్ణ యం తీసుకుంటుందో. ఎందరు ఆశావహుల ఆశలను ఆవిరి చేస్తుందో ఎ వరికి పట్టం కడుతుందో చూడాలి..!

ప్రవళిక కేసులో శివరామ్‌కు బెయిల్ బెయిల్ ఇచ్చిన నాంపల్లి కోర్టు

- అన్యాయంగా ఇరికించారన్న మాజీమంత్రి రవీంద్ర నాయక్

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): టీఎస్ పీఎస్సీ గ్రూప్స్ అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రా థోడ్‌కు బెయిల్ వచ్చింది. పోలీసులు శనివారం నాడు నిందితుడు శి వరాం రాథోడ్ నాంపల్లి కోర్టు లో ప్రవేశపెట్టారు. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నిందితుడిని పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన కోర్టు శివరాం రాథోడ్ రిమాండ్ కు అనుమతించింది. కానీ ప్రవళిక ఆత్మహత్య కేసులో సరైన సాక్షాధా లు లేనందున నాంపల్లి కోర్టు నిందితుడు బెయిల్ ఇచ్చింది. రూ. 50 00 వ్యక్తి గత పూచికత్తుతో శివరాంను విడిచి పెట్టాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారిన గ్రూప్2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య కేసులో ప్రధాన నింది తుడు శివరాంను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లి కోర్టులో లొంగిపోయేందుకు వచ్చిన శివరాం సరెండర్ పిటి షన్ వేశాడు. ప్రవళిక ఆత్మహత్య కేసు దర్యాప్తులో ఉందని, కేవలం ఎఫ్ఐఆర్ ఆధారంగా రిమాండ్ విధించలేమంటూ శివరాం వేసిన పి టిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అనంతరం పోలీసులు నాంపల్లి కో ర్టు ప్రాంగణంలోనే శివరాంను అరెస్ట్ చేయడం తెలిసిందే. పెళ్లి చేసు కుంటానని శివరాం నమ్మించి మోసం చేయడంతోనే ప్రవళ్లిక ఆత్మహ త్య చేసుకున్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలో ప్రవళిక ఆత్మహత్య విషయంపై శివరాంపై 417, 420, 306 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదిలావుంటే ప్రవళిక ఆత్మహత్య కే సులో సంబంధం లేని గిరిజన యువకుడిని ఇరికించారని మాజీమం త్రి రవీంద్రనాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొ ట్టాలని గిరిజనులకు రవీంద్రనాయక్ పిలుపునిచ్చారు. డీసీపీ తన ఉ ద్యోగం కోసం గిరిజన యువకుడిని అన్యాయంగా ఇరికించారు. ప్ర భుత్వ అసమర్థ నిర్వాకం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుంది. ప్రవ ళిక తల్లిదండ్రులను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని ప్రలోభ పెట్టారు. లేని కట్టుకథను అల్లి శివరాంను కేసులో అన్యాయంగా ఇరికించారు. ఆధారాలు లేవని కోర్టు చెప్పినా.. అరెస్ట్ చేయటం దుర్మార్గం. ప్రవళిక ఆత్మహత్యను ప్రేమ వ్యవహారంగా కేసీఆర్ ప్రభుత్వం చిత్రీక రించింది. ఎన్నికల్లో ఇబ్బంది అవుతోందని.. తల్లిదండ్రులను ప్రగతి భవన్‌కు పిలిపించి మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 12శాతం రిజర్వే షన్లు, పోడు పట్టాల పేరుతో.. కేసీఆర్ గిరిజనులను రెండుసార్లు మో సం చేశాడు. గిరిజనులపై అత్యాచారాలను నియంత్రించటంలో ప్రభు త్వం విఫలం అయిందని రవీంద్రనాయక్ పేర్కొన్నారు.

సమాజ సేవే పోలీసుల ఊపిరి : డీజీపీ

హైదరాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): సమాజ శ్రేయస్సే ఊపి రిగా ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు డీజీపీ అంజనీ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించు కున్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా హైదరాబాద్ గోషామహాల్ స్టేడియంలో నిర్వహించిన కార్య క్రమానికి డీజీపీ అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీ సుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీ సు సేవల్లో తెలంగాణ ముందువరుసలో ఉందన్నారు. భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా మారాయని చెప్పారు. అత్యధిక సీసీ కెమెరాలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో క్రైం రేట్ తగ్గుతూ వస్తున్నదని వెల్లడించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధా న్యమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ సనీడీప్ శాండిల్య, అడిషనల్ డీజీలు సౌమ్య మిశ్రా, శివధర్ రెడ్డి, సంజయ్ కుమా ర్ జైన్, అనీల్ కుమార్, మహేష్ భగవత్ లతోపాటు పలువురు పోలీసు వున్నతాధికారులు, రిటైర్డ్ డీజీపీలు, రిటైర్డ్ ఉన్నతాధికారులు, అమర పోలీ సు కుటుంబాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం 'అమరులువారు' అనే పు స్తకాన్ని డీజీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ ప రేడ్ ప్రత్యేకతగా నిలిచింది. దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం అమరులైన 189 మంది పోలీస్ అదికారుల పేర్లను ఈ సందర్భంగా చదివి వారి సేవ లను స్మరించుకున్నారు.

పండుగపూట కూడా ప్రజల రక్షణే ధ్యేయంగా రోడ్లపై గస్తీ కాస్తుంటాం..! డిజిపి

ఎలాంటి పండుగనైనా ప్రజలు కుటుంబాలతో గడిపితే పోలీసు సి బ్బంది మాత్రం రోడ్డుపై పెట్రోలింగ్ చేస్తూ ఉంటారని డీజీపి అంజనీ కు మార్ అన్నారు. దేశ ప్రజలు ఇండల్లో ప్రశాంతంగా పండుకుంటున్నారం టే రోడ్డుపై పోలీసుల విధి నిర్వహణే కారణమని తెలిపారు. ఎలాంటి పం డుగనైనా ప్రజలు కుటుంబాలతో గడిపితే పోలీసు సిబ్బంది మాత్రం రో డ్డుపై పెట్రోలింగ్ చేస్తూ ఉంటారని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రజల ంతా కుటుంబసభ్యులతో ఇళ్ళల్లో ఉంటే, కానిస్టేబుల్ సిబ్బంది మాత్రం తమ ప్రాణాలను పణంగా పెట్టి రోడ్లపై విధి నిర్వహణ చేశారని గుర్తు చే శారు. విధి నిర్వహణ ఛాలెంజ్లను ధైర్యంగా ఎదుర్కొంటున్న సిబ్బందికి సెల్యూట్ చేస్తున్నానని అంజనీకుమార్ తెలిపారు. గొప్ప విజయం

సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ అమలు

- డబ్బు, బంగారం సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలి
- ఎన్నికల నియమావళి ఉల్లంఘనల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 21, (మనం న్యూస్): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజనా కుమార్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా 24 గంటల వ్యవధిలో తీసుకున్న చర్యల పై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధా యాప్ ద్వారా లేదా నేరుగా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి ధృవీకరించాలని, ప్రతి రోజూ ఎంసిఎంసి , సువిధా యాప్, ఆఫ్ లైన్ దరఖాస్తుల పై ఎన్నికల అధికారి దృష్టి సారించాలన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనల పై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అపీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలని ఆయన ఆదేశించారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదు పై వచ్చే అపీల్ లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని వికాస్ రాజ్ వివరించారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం పాత్రికేయులకు అందించాలని, దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణిత నమూనాలో సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనిఖీ వీడియో కెమెరాలో రికార్డు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వలనరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వలనరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తించే సమయంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని , సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు అపోహలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాల పై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర బలగాలను విస్తృతంగా ఉపయోగించాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన బలగాలకు ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు విధులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి బి. గోపి, సిపి ఎల్. సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఇంచార్జీ డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీఓలు కె. మహేశ్వర్, రాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 21, (మనం న్యూస్): సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి వారు సమాజానికి అందించిన సేవలు వెలకట్ట లేనివని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో స్మృతి పరేడ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ బి.గోపి, రాజన్న జోన్ డిఐజి కె.రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీసు అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 47 మంది పోలీసులు అసాంఘిక శక్తులపై జరిపిన పోరులో ప్రాణత్యాగం చేశారని వివరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరిస్తున్నామని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. గత 2022 అక్టోబర్ నుండి ఈ సంవత్సరం ఆగస్టు ఒకటి వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన 189 మంది పోలీసుల పేర్లను ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సి.రాజు చదివి వినిపించారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్‌కు ఆర్ఐ ఎం.సురేష్ కమాండర్ గా వ్యవహరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎ.లక్ష్మినారాయణ , సి.రాజు, ఏసీపీలు నరేందర్, కరుణాకర్ రావు, జీవన్ రెడ్డి, కాశయ్య, మాధవి, శ్రీనివాస్, విజయకుమార్, ప్రతాప్, సర్వర్, వేణుగోపాల్, ఎస్సిఐ వెంకటేష్ లతో పాటుగా పలువురు పోలీసు అధికారులు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నిజామాబాద్, అక్టోబర్ 21, (మనం న్యూస్): బతుకమ్మ వేడుకలను శనివారం నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, టీఎన్జీవో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ముఖ్య ఆతిథులుగా పాలొన్నారు. ఈ సందర్భంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగ సోదరీమణులు, నగర ఆడపడుచులు హాజరై బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఆడపడుచుల అందమైన ఆట బతుకమ్మ అని, బతుకమ్మ సంబరాలను అన్ని శాఖల మహిళా ఉద్యోగులను సమన్వయపరిచి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం నందు బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడానికి అనుమతినిచ్చిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి, పండుగ వాతావరణం నెలకొల్పిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, కార్యదర్శి నేతికుంట శేఖర్, జిల్లా కార్యవర్గ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి, బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి పిల్లా పాపతో విచ్చేసిన మహిళా ఉద్యోగ సోదరీమణులకు, నగర ఆడపడుచులకు టీఎన్జీవో పక్షాన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు సంఘం అమృత్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, అధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, ఎన్జీవో కేంద్ర బాధ్యులు సత్యనారాయణ గౌడ్, నరసింహా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కొండల్ రెడ్డి, పోల శ్రీనివాస్, మచ్చకూరి సతీష్‌కు మార్, సలహాదారులు ఆకుల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, జాఫర్ హుస్సేన్, జాకీర్, సత్యం, ఉమా కిరణ్, దినేష్ బాబు అతిక్ తదితరులు పాల్గొన్నారు.

వైరలవుతున్న సిపిఐ నారాయణ, కాంగ్రెస్ నాయకుని మధ్య సంభాషణ

మంచిర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా కమూనిస్ట్ పార్టీకి కేటాయించింది. అయితే అధికారికంగా విషయం ప్రకటన రావాలి. శనివారం నాడు ఒక వీడియోలో ఈ సీటు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు అని పరిచయం చేసుకుని సి.పి.ఐ అగ్ర నేత నారాయణతో మాట్లాడిన ఫోన్ కాల్ సంబాషణ వైరల్ అయింది. సంభాషణ వివరాలిలా ఉన్నాయి..

వ్యక్తి : సర్ నారాయణ గారా ..?

సి.పి.ఐ నారాయణ: హా..ఎవరు కావాలి..?

వ్యక్తి: సార్ నేను చెన్నూర్ నియోజకవర్గం నుంచి సార్,నాపేరు భరత్ సార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షున్ని చెన్నూర్ టికెట్ ని ఎందుకు తీసుకున్నారు మీరు

సి.పి.ఐ నారాయణ: అది కాంగ్రెస్ పార్టీతో మాట్లాడుకోండి

వ్యక్తి:దయచేసి బాల్క సుమన్ ను గెలిపించడానికి అచ్చినట్లే సార్ మీరు.

సి.పి.ఐ నారాయణ: నన్ను కాదండి, మీరు కాంగ్రెస్ పార్టీతో మాట్లాడండి

వ్యక్తి:కాంగ్రెస్ పార్టీ నే సార్, గెలిచే కాడా కొట్లాదున్ని సార్, గెలవని కాడ ఎందుకు సార్ అడుగుడు

సి.పి.ఐ నారాయణ:నీ కెందుకయ్యా గెలుస్తామో, ఓడిపోతామో

వ్యక్తి:అంటే బాల్క సుమన్తో కుమ్మక్కు అయినట్టే కదా మీరు

సి.పి.ఐ నారాయణ: మీరు కూడా అమ్ముడు పోయినట్టే

వ్యక్తి:మీరు అమ్ముడు పోతాంద్రు బి.ఆర్.ఎస్.కు అమ్ముడు పోతాంద్రు ,బాల్క సుమన్ కు అమ్ముడు పోతాంద్రు

సి.పి.ఐ నారాయణ:ఎవడు అమ్ముడు పోడూ, మీ నాయన అమ్ముడు పోయింద్రు,మీ తాత అమ్ముడు పోయింద్రు

వ్యక్తి:మీ వయస్సుకు తగ్గ పనిచేయుండ్రి సార్...

ఇలా సిపిఐ అగ్ర నేత నారాయణతో మాట్లాడిన వ్యక్తి ఫోన్ కాల్ సంభాషణ సంచలనంగా మారింది. ఆ ఫోన్ కాల్ లో ఆ వ్యక్తి పరిచయం చేసుకున్న విధంగా, ఆటను మొదలు పెట్టింది కాంగ్రెస్ వాదీన లేక, బారాసా పార్టీ ఆడిన మైండ్ గేమా, లేక మామూలు ఓటరా, లేక టికెట్ ఆశిస్తున్న ఆశావాదుల్లో ఎవరైనా అనేది తేలాలి. మాట్లాడిన వ్యక్తి ఫోన్ కాల్ నంబర్‌ను ట్రేస్ చేస్తే కాని అసలు విషయం బయటికి రాదు. ఇంకా పూర్తిగా పొత్తు పొడవక ముందే చెన్నూర్‌లో ఇలాంటివి మొదలయితే ఇక సిపిఐ, మిత్ర పక్షంగా కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి ప్రచారం, నామినేషన్ ల పర్వం లోపల గానీ, తర్వాత గానీ ఎన్ని రకాల వార్తలు, వాస్తవాలు పుట్టుకొస్తాయో వేచి చూడాలి.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- సీఐ రామలింగారెడ్డి

హుజూర్‌నగర్,అక్టోబర్21,(మనంన్యూస్): పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ అవరణలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్‌ల త్యాగాలను స్మరించుకొని వారి ఆశయాలను కొనసాగించాలని వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎస్ఐలు లింగయ్య, పరమేష్, జహంగీర్, బాలకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలి

- కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. కలీమొద్దీన్

తొగుట, అక్టోబర్ 21, (మనం న్యూస్): తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పబడిన దుర్గామాత అమ్మవారి వద్ద కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. కలీమొద్దీన్ శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నామన్నారు. అన్నదానం నిర్వహించిన కలీమొద్దీన్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి వేల్పుల స్వామి, ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆదరణతో ఎమ్మెల్యేగా గెలుస్తా

- ఎమ్మెల్యే అభ్యర్థి, ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు
- ప్రచారంలో దూసుకెళ్తున్న పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్, అక్టోబర్ 21, (మనం న్యూస్): ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరి, శ్రీనివాస్‌పురం, అమరవరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఓజో ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానని స్థానికుడినైన తనను మీ బిడ్డగా గుర్తించి సింహం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు, ఓజో ఫౌండేషన్ టీం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

ములుగు, అక్టోబర్ 21, (మనం న్యూస్) : రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో గల ఈవీఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్‌తో కలసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ములుగు నియోజక వర్గంనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, రవీందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు ప్రశంసా పత్రాన్ని అందించిన కమిషనర్

వరంగల్, అక్టోబర్ 21, (మనం న్యూస్) : కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ కు చెందిన సామాజిక సేవ రత్న, హెడ్ కానిస్టేబుల్ గుండా బత్తిన జయరాజ్ ఇప్పుటి వరకు 33 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా శనివారం పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు పోలీస్ విభాగం గర్వించాలని, అతని స్ఫూర్తిగా అందరూ సామాజిక సేవ చేయుటకు ముందుకు రావాలని ఆయన కోరారు.

దుర్గామాతను దర్శించుకున్న కొమ్మూరి రాకేష్

చేర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని కొమ్మూరి రాజేష్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు లలిత త్రిపుర సుందరి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్‌రెడ్డి, కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

రుద్రేశ్వర స్వామి ఆలయంలో పసుపు కుంకుమ

చేర్యాల, అక్టోబర్ 21, (మనం న్యూస్): చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో ఉల్లెంగల సేవా ట్రస్టు చైర్మన్ ఏకానందం పద్మ ఆధ్వర్యంలో చేర్యాల మండలంలోని విఓ, ఈఓ అధ్యక్ష కార్యదర్శులకు పసుపు కుంకుమ అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తాటికొండ సదానందం, మాజీ ఎంపిటిసి వేణు, రైతు కో ఆర్డినేటర్ పుప్పాల మహేందర్, వార్డు మెంబర్ రణం ప్రశాంత్, కాలువల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్,అక్టోబర్ 21, (మనం న్యూస్): దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడపడుచులకు నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేయనున్న బతుకమ్మ సంబరాలను మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అందమైన రంగురంగుల బతుకమ్మలను తయారు చేసుకుని పోటీలలో పాల్గొనాలని కోరారు. అందమైన బతుకమ్మలను తీసుకొచ్చిన మహిళలకు మొదటి బహుమతిగా రూ. 10,116లు, 2వ బహుమతి 8,116లు, 3వ బహుమతి రూ. 6,116లు, 4వ బహుమతి రూ. 4,116లు, 5వ బహుమతి రూ. 2,116లు, 6వ బహుమతి రూ. 15,16లు అందిస్తామని బతుకమ్మ పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్‌సోలేషన్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలి

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 21, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకల క్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. శనివారం దేవినరాత్రి ఉత్సవాల్లో భాగంగా అర్వపల్లిలో దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ నుంచి తప్పుకోనున్న.. రోహిత్ ,కోహ్లీ ?

న్యూజిలాండ్ మ్యాచ్ తరువాత!

ఐసీసీ ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్లో న్యూజిలాండ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగు విజయాలతో దూసుకెళ్తోంది. ఇప్పటివరకు ఓటమి ఎరుగని జట్టుగా నిలిచారు బ్లాక్ క్యాప్స్. పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని ఆక్రమించారు. న్యూజిలాండ్ తరువాత భారత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. నాలుగు విజయాలు- ఎనిమిది పాయింట్లు టీమిండియా ఖాతాలో ఉన్నాయి. తన తదుపరి మ్యాచ్ ఆడబోతోంది టీమిండియా. న్యూజిలాండ్ను ఎదుర్కొనబోతోంది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హిమాచల్ ప్రదేశ్లోని ధర్మశాల స్టేడియంలో ఈ పోరు ఆరంభమౌతుంది. ఈ రెండు జట్లకూ ఇది అయిదో మ్యాచ్. ఓటమి అనేది ఎరుగవు ఈ రెండు జట్లు కూడా. వరల్ కప్ 2023లో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్లనూ గెలిచాయి. చెరో ఎనిమిది పాయింట్లతో పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. న్యూజిలాండ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. నెట్ రన్రేట్ ఆధారంగా భారత్ రెండోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా టీమ్ మూడో స్థానంలో కొనసాగుతోంది. న్యూజిలాండ్తో మ్యాచ్ తరువాత సీనియర్లు బ్రేక్ తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కేప్టెన్ రోహిత్ శర్మ సెతం ఒకట్రెండు మ్యాచ్ల కోసం బ్రేక్ తీసుకుంటాడని చెబుతున్నారు. కివీస్తో మ్యాచ్ తరువాత సుదీర్ఘమైన విరామం రావడం, ముమ్ముందు బలమైన జట్లను ఎదుర్కొనాల్సి వస్తోండటం వల్ల బ్రీఫ్ బ్రేక్ తప్పకపోవచ్చని అంటున్నారు. ఈ లిస్తో రోహిత్ శర్మ ఒక్కడే కాదు.. మరో అయిదుమంది కీ ప్లేయర్ల పేర్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ, శుభ్మన్ గిల్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, జస్ప్రీత్ బుమ్రా కూడా బ్రేక్ తీసుకోవచ్చని తెలుస్తోంది. వారి కుటుంబ సభ్యులతో గడపడానికి కొంత సమయం ఇచ్చినట్టవుతుందని బీసీసీఐ భావిస్తోన్నట్లు సమాచారం.

హార్దిక్ పాండ్యాకు రీప్లేస్..?: ఆ ఇద్దరిలో ఎవరు..?

న్యూజిలాండ్తో మ్యాచ్ తరువాత మరో గేమ్ ఆడటానికి వారం రోజుల పాటు ఎదురు చూడాల్సి ఉంటుంది టీమిండియాకు. తన తదుపరి మ్యాచ్ను ఈ నెల 29వ తేదీన ఆడాల్సి ఉంది. బలమైన ఇంగ్లాండ్ను ఢీ కొట్టాల్సి ఉంది. బ్యాక్ టు బ్యాక్ హెవీ మ్యాచ్లే ఇవి. ఈ నేపథ్యంలో కివీస్తో మ్యాచ్ తరువాత వారం రోజుల పాటు మరో గేమ్ లేకపోవడం వల్ల ఆ సమయంలో కీ ప్లేయర్లకు బ్రేక్ ఇస్తే రీఛార్జ్ అవుతారని బీసీసీఐ భావిస్తోంది. ఇంగ్లాండ్తో జరిగే మ్యాచ్ కూడా ధర్మశాలలోనే షెడ్యూల్ అయింది.

హెండిక్స్ దూకుడు.. క్లాసెన్ ఊచకోత..

రెండు అగ్రశ్రేణి జట్లు అయిన ఇంగ్లండ్ - దక్షిణాఫ్రికా మధ్య ముంబైలోని వాంఖెడే స్టేడియం వేదికగా జరుగుతున్న 20వ లీగ్ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సఫారీలు.. ఇంగ్లండ్ ఎదు ట భారీ లక్ష్యాన్ని నిలిపారు. రీజా హెండ్రిక్స్ (75 బంతుల్లో 85, 9 ఫోర్లు, 3 సిక్సర్లు)కు తోడు రస్సీ వాన్ డెర్ డసెన్ (61 బంతుల్లో 60, 8 ఫోర్లు) నిలకడకు తోడు ఆఖర్లో హెన్రిచ్ క్లాసెన్ (67 బంతుల్లో 109, 12 ఫోర్లు, 4 సిక్సర్లు) వీరవిహారం చేసి శతకం బాదాడు. మార్కో జాన్సెన్ (42 బంతుల్లో 75 నాటౌట్, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) కూడా చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో సౌతాఫ్రికా 7 వికెట్ల నష్టానికి 399 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్.. తొలి ఓవర్లో రెండో బంతికి క్వింటన్ డికాక్ వికెట్ తీసి సఫారీలకు షాకిచ్చినా ఆ తర్వాత వికెట్ల కోసం 19 ఓవర్లు వెయిట్ చేయాల్సి వచ్చింది. హెండ్రిక్స్, డసెన్లు రెండో వికెట్కు 121 పరుగులు జోడించారు. ఈ ఇద్దరూ అర్ధ సెంచరీలు పూర్తి చేసుకుని దక్షిణాఫ్రికా మెరుగైన స్కోరు సాధించేందుకు మెరుగైన పునాది వేశారు. ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ పేసర్లు రీస్ టాప్లీ, డేవిడ్ విల్లే, జో రూట్, గస్ అట్కిన్సన్, మార్క్ వుడ్ లను మార్చి మార్చి ప్రయో గించినా ఫలితం లేకపోయింది. సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని ఎట్టకేలకు అదిల్ రషీద్ విడదీశాడు. రషీద్ వేసిన 19వ ఓవర్లో నాలుగో బంతికి డసెన్.. బెయిర్ స్టోకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తాత్కాలిక సారథి ఎయిడెన్ మార్క్రమ్తో జట్టుకట్టిన హెండ్రిక్స్.. అతడితో కూడా మూడో వికెట్ కు 39 పరుగులు జోడించిన తర్వాత రషీద్ సఫారీలకు మరో షాకిచ్చాడు. 25వ ఓవర్ రెండో బంతికి రషీద్.. హెండ్రిక్స్ను క్లీన్ బౌల్ చేశాడు. హెండ్రిక్స్ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన క్లాసెన్తో కలిసి మార్క్రమ్.. క్లాసెన్తో కలిసి సఫారీ స్కోరుబోర్డును నడిపించాడు. ఈ ఇరువురూ నాలుగో వికెట్కు 69 పరుగులు జోడించారు. 35 ఓవర్లో సఫారీ సారథిని టాప్లీ బోల్తా కొట్టిం చాడు. డేవిడ్ మిల్లర్ (5) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు.

కసిగా బాదిన క్లాసెన్..

మార్క్రమ్ నిష్క్రమించాక మార్కో జాన్సెన్తో కలిసి క్లాసెన్ రెచ్చి పోయాడు. ఆఖరి ఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు ఇంగ్లీష్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. టాప్లీ వేసిన 41వ ఓవర్లో రెండు బౌండరీ లు బాదిన క్లాసెన్.. అతడే వేసిన 43వ ఓవర్లో రెండు బౌండరీలు ఓ భారీ సిక్సర్ బాది సఫారీ స్కోరుబోర్డును 300 మార్కు దాటించాడు. 40 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన క్లాసెన్.. తర్వాత యాభై పరుగులు చేయడానికి కేవలం 21 బంతులు మాత్రమే తీసుకోవడం గమనార్హం. 61 బంతుల్లోనే క్లాసెన్ శతకం బాదాడు. సిక్సర్లు, ఫోర్లతో కసిగా బాదిన క్లాసెన్.. ఆఖర్లో ఇంగ్లీష్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. చివరి మూడు ఓవర్లలో అయితే బంతి బౌలర్ల చేతిలో కంటే బౌండరీ లైన్ ఆవలే ఎక్కువగా ఉంది. గస్ అట్కిన్సన్ వేసిన 48వ ఓవర్లో జాన్సెన్ రెండు సిక్సర్లు ఓ ఫోర్ బాది 35 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఇక టాప్లీ వేసిన 49వ ఓవర్లో జాన్సెన్ మూడు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. ఆరో వికెట్కు ఈ ఇద్దరూ ఏకంగా 138 పరుగులు జోడించారు. చివరి పది ఓవర్లలో సఫారీలు ఏకంగా 143 పరుగులు పిండుకున్నారంటే వాళ్ల విధ్వంసం ఏ మేరకు సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఆఖరికి చివరి ఓవర్లో క్లాసెన్.. అట్కిన్సన్ బౌలింగ్లో బౌల్ అయ్యాడు. సఫారీలకు ఇంగ్లండ్పై ప్రపం చకప్లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో టాప్లీకి మూడు వికెట్లు దక్కగా రషీద్ రెండు వికెట్లు పడగొట్టాడు.

నయనతార డ్రీమ్ ప్రాజెక్ట్..?

లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటివలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్ని అందుకుంది. ఇప్పడు మరో డ్రీమ్ ప్రాజెక్ట్కి సైన్ చేస్తోంది. కమల్ హాసన్, మణిరత్నం కలయికలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో కథానాయికగా నయనతారని ఎంచుకున్నారు మేకర్స్. ఇప్పటివరకూ దాదాపు అగ్ర కథానాయకులందరితో జోడి కట్టింది నయన్. కానీ కమల్ హాసన్తో నటించే అవకాశం రాలేదు. కమల్ హాసన్తో పని చేయడం తన డ్రీమ్ అని చాలా సందర్భాల్లో చెప్పింది. ఇప్పుడా డ్రీమ్ తీరబోతుంది. అయితే ఈ సినిమా కోసం నయనతార రేమ్యునిరేషన్ రికార్డ్ రేంజ్లో వుంది. జవాన్ కోసం దాదాపు 10 కోట్లు తీసుకుంది నయన్. ఇప్పుడు కమల్ హాసన్ సినిమాకి రేమ్యునిరేషన్ మరింత పెంచింది. 12 కోట్ల రూపాయిలు ఈ సినిమా కోసం రేమ్యునిరేషన్గా అందుకోనుందని సమాచారం. ఈ రేంజ్లో రేమ్యునిరేషన్ తీసుకుంటున్న తొలి సౌత్ హీరోయిన్గా కూడా రికార్డ్ క్రియేట్ చేసింది నయన్. కమల్ హాసన్ మణిరత్నం కలసి గతంలో 'నాయకుడు' చిత్రంతో అలరించారు.

వైజయంతీ మూవీస్ 9 ఎమోషన్స్ నుంచి కొత్త పోస్టర్..

టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ వైజయంతీ మూవీస్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా.. తమ బ్యానర్లో నటించిన కథా నాయికలను ఒకొక్కరిగా విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. మొదట 'జగదేక వీరుడు అతిలోక సుందరి'లో శ్రీదేవి చేసిన ఇంద్రజ పాత్ర పోస్టర్ని పోస్ట్ చేసి 'మా ఇంద్రజ' అని క్యాప్షన్ పెట్టింది. ఆ తర్వాత 'మా సీత' అంటూ సీతారామంలో మృణాల్ ఠాకూర్ పోస్టర్ను పోస్ట్ చేశారు. మూడో రోజు ఆజాద్ సినిమాలో అంజలిగా సౌందర్య పోస్టర్ను షేర్ చేశారు. నాలుగో రోజు అమ్మ రాజీనామా సినిమాలో భారతిగా శారద పోస్టర్ని షేర్ చేశారు. అయిదో రోజు ఎవడే సుబ్రమణ్యంలో ఆనందిగా మాళవిక నాయర్ని, ఆరో రోజు కుమారి శ్రీమతిలో శ్రీమతిగా నిత్యా మీనన్ పోస్టర్ని షేర్ చేశారు. ఇక తాజాగా ఏడో రోజు జాతి రత్నాలు సినిమాలో చిట్టిగా ఫరియా అబ్దుల్లా పోస్టర్ని వైజయంతీ మూవీస్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్గా మారింది.

మనం సినిమా
manamcinema

ఓజీ భామకు క్రేజీ ఆఫర్.. జోడీ రిపీట్..!



హీరోయిన్ ప్రియాంక మోహన్ సూపర్ ఫామ్లో వుంది. ఆమెకు వరుసగా పెద్ద సినిమాల అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్స్టర్) సినిమా చేస్తోంది ప్రియంక. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే దళపతి విజయ్, వెంకట్ ప్రభు సినిమాకి సైన్ చేస్తింది. ఇప్పుడు ఆమెకు మరో క్రేజీ అవకాశం వచ్చింది. నేచురల్ స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ మరోసారి కలిసి సినిమా చేయబోతున్నారు. డి.వి.వి. ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై రూపొందనున్న ఈ చిత్రం దసరాకి ప్రారంభం కానుంది. అందులో నాని సరసన ప్రియాంక మోహన్ని కథానాయికగా ఎంపిక చేస్తారని సమాచారం. ప్రియాంక, నాని 'గ్యాంగ్లీడర్' సినిమాతోనే తెలుగు ప్రేక్షకులకు పరి చయమైయింది. తర్వాత 'డాక్టర్' సినిమా విజయంతో మంచి క్రేజ్ని సమపాయించుకుని టాప్ స్టార్స్తో కలిసి నటించే అవకాశాలు అందుకుంది. ఇప్పుడు ఈ జోడి మరోసారి సందడి చేయనుంది. ప్రస్తుతం నాని నటిస్తున్న హాయ్ నాన్న చిత్రం డిసెంబర్లో విడుదల కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.